# శక్తి పీఠాలు

- చారిత్రక నేపథ్యం

మేడవరపు సంపత్ కుమార్
M.A., సంస్కృతం

# శక్తిపీఠాలు

## - చారిత్రక నేపథ్యం

మేడవరపు సంపత్ కుమార్
M.A., సంస్కృతం

వెల : రూ. 20/- లు

# శక్తిపీఠాలు

## - చారిత్రక నేపథ్యం

**మేడవరపు సంపత్ కుమార్**
4-399, విశ్వామిత్ర బిల్డింగ్
తారకరామానగర్, నరసింహారోడ్,
జగన్నాథపురం, కాకినాడ - 2.

ప్రచురణ - 2006

ప్రతులు :
**గొల్లపూడి వీరాస్వామి సన్స్**
కోటగుమ్మం - రాజమండ్రి

గ్రాఫిక్స్ :
**సూర్యా గ్రాఫిక్స్**
సూపర్ బజార్ కాంప్లెక్స్
మెయిన్‌రోడ్, కాకినాడ - 1.
సెల్ : 98482 77353

ముద్రణ :
**శ్రీపతి ప్రెస్**
మెజస్టిక్ సినిమా వీధి,
కాకినాడ - 1.
ఫోన్ : 2365140

అంకితం

# జననీ జనకులకు



సంగీత - సాహిత్య - మంత్రమూర్తులు

శ్రీ మేడవరపు పండిత సుబ్రహ్మణ్యా శాస్త్రి

శ్రీమతి సూర్య సావిత్రి

# పీఠిక

మన భారత దేశంలో అష్టాదశ శక్తిపీఠాలు ఎంతో ప్రశస్తిని పొందాయి. ఇందులో కొన్ని పీఠాల స్థలవిషయంలో మత భేధాలున్నాయి. అసలు ఈ శక్తిపీఠాలు ఎలా ఏర్పడ్డాయి ? ఎప్పుడు ఏర్పడ్డాయి ? అనే విషయాన్ని పరిశీలిస్తే కొంత కధ, చారిత్రక విషయాలు తెలుస్తాయి.

స్త్రీ వల్లనే సృష్టి వ్యాప్తి జరుగుతున్నదని అతి ప్రాచీనకాలంలో యోని కుండమును పూజించడం, సంగమానికి కారణుడైన ఈశ్వరుని లేదా పురుషుని లింగాకారంగా పూజించడం హరప్పా నాగరికతకు ముందు నుంచీ ఉన్నట్లు తెలుస్తోంది.

శక్తి పీఠాల విషయానికొస్తే దక్షయజ్ఞనాశనం - సతీ దేహావయవముల పతన స్థానములే శక్తి పీఠముల య్యాయని అసలు కధ - ఇందులో వివాదంలేదు. కాని దక్షకధకు మూలకధ ఋగ్వేదం 10-61-5 లో ఉంది. అది బ్రాహ్మణములలోను, పురాణాలలోను రూపాంతరం చెంది శక్తిపీఠాలుగా ఏర్పడడానికి కారణమయింది.

మనవుడు పుట్టి - పెరగడానికి, యోని - స్తనములు ముఖ్య కారణంగా భావించి అతి ప్రాచీన మానవుడు ఈ మూడూ పూజ్య స్థానములుగా భావించి, యోని, స్తనకుండములను పూజించినట్లు "మహాభారతం" 12-283-19 లో ఉన్నది. ఇదే క్రమేణా అనేక పీఠములుగా 3-4-7-10-18-8-51-64-108 ఇలా అనేకములగా ఏర్పడ్డాయి.

పీఠ భావన అనేది బౌద్ధం నుంచే వచ్చిందనేది చారిత్రక సత్యం. ఋగ్వేదంలోనూ, కొన్ని పురాణాల్లోనూ దక్షకధకు మూల కధ ఉన్నది. పీఠముల ప్రసక్తి, సతీ అవయవములు పడడం అనేదే లేదు. అనేక గ్రంధములు - రచనలు - ఈ రచనలో తోడ్పడ్డాయి. వారందరికీ కృతజ్ఞతలు.

12-12-2005
కాకినాడ - 2.

మేడవరపు సంపత్ కుమార్

శక్తిపీఠాలు అమ్మవారి అవయవ భాగాలు పడినచోట్లుగా భావించి ఇవి 18గా ప్రసిద్ధిపొందాయి. ఈ అష్టాదశ శక్తిపీఠాలగూర్చి ఒక చిన్న వ్రాత ప్రతి కలకత్తాలోని "రాయల్ ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్" గ్రంథాలయంలో నెం. 5913 గా ఉన్నది. ఇది శంకరాచార్య విరచితంగా చెప్పబడి 1806లో శంభునాధ్‌కర్ చేత ఒక ప్రతి వ్రాయబడినట్లు పేర్కొనబడింది.

ఈ శంకరాచార్యులు బహుశా ఎ.డి. 1661 సం॥లోని "తారారహస్యవృత్తిక" అనే బెంగాలీ తంత్రశాస్త్ర రచయిత శంకర ఆగమాచార్యులుగా పరిశోధకులు భావిస్తున్నారు. "అష్టాదశపీఠాని" అన్న ఆ చిన్న వ్రాతప్రతి ఇట్లున్నది.

★ **మహాకాళ్యైనమః । అష్టాదశపీఠానిలింఖ్యతే ।**

**లంకాయాం శంకరీదేవి కామాఖ్యా కాంచికాపురే**

**ప్రద్యుమ్నే శృంఖలాదేవి చాముండా క్రౌంచపట్టణే ।**

**ఆలాపురే యుగలాదేవి శ్రీశైలాభ్రమరాంబికా**

**ఉజ్జయిన్యాం మహాకాళీ మాహురే ఏకవీరికా ।**

**ఉత్కలే విరజాదేవీ మాణిక్యా చక్రకోటిరే**

**హయక్షేత్రే కామరూపీ ప్రయాగే మాధవేశ్వరీ ।**

**జ్వాలాయాం వైష్ణవీ దేవీ గయామాంగల్య కోటికా**

**వారాణస్యాం విశాలాక్షీ కాశ్మీరేతు సరస్వతీ ।**

**అష్టాదశాని పీఠాని యోగినాం ధ్యానినిర్మితం (?)**

**తేషాం పఠనమాత్రేణ జ్వరదారిద్ర్య నాశనమ్ ॥**

ఇతి శంకరాచార్య విరచితం అష్టాదశపీఠం సంపూర్ణం । ఇతి శ్రీ శంభునాథకర్ (కరేణ) ఉత్కలదేశస్థ బ్రాహ్మణ వేలంపురీకర - జహాజపురీయ - వైతరణీయ బ్రాహ్మణాచ్ఛ్రుత్వా లిఖితమ్ । సంవత్ 1583 పౌషకృష్ణకాదస్యాం: శుక్రేలిఖితం కలికాతాఖ్య పట్టణే । శుభమస్తు సర్వజగతామ్॥

ఒక ఒడియా బ్రాహ్మణునివల్ల తాను విని కలకత్తాలో దీనిని వ్రాసినట్లు శంభునాథకర్ చివరగా వ్రాశాడు. పై రచనలో కొన్ని వ్యాకరణ, పద స్ఖాలిత్యాలున్నాయి. అవి లేఖక ప్రమాదమో కావచ్చు.

అష్టాదశ పీఠముల భావన ఒకసారే ఏర్పడినది కాదు. నాలుగు దిక్కులా 4 పీఠాలు ఏర్పడి కాలక్రమంలో 4-7-10-18-50-51-108 శక్తిపీఠాలు ఏర్పడ్డాయి. దీనిమూలకథ ఒకసారి పరిశీలిస్తే ఇలా ఉంటుంది.

మన పురాణముల కథనం ప్రకారం సతీదేవి దక్షయజ్ఞ సందర్భమున అవమానించపబడి ప్రాణత్యాగం చేసినపుడు శివుడు ఆమె శవమును భుజముపై ధరించి భ్రాంత చిత్తుడై తిరుగుచుండగా విష్ణువు తన చక్రముతో ఆమె శరీర భాగములను ఖండించగా అవిపడిన చోటు ఒక్కొక్క శక్తిపీఠముగా వెలసినవని చెప్పబడినది. దీనికి ఆదిమూలం -

★ ఋగ్వేదంలో 10వ మండలం 61వ సూక్తం 5-6-7 మంత్రములందు దక్షయజ్ఞ కథామూలం ఉన్నది.

ప్రజాపతి (బ్రహ్మ) ఒకసారి యజ్ఞము చేస్తూ తన కుమార్తెతో సంభోగము చేయసాగెను. ఇది చూసి దేవతలు కోపించి అతనిని శిక్షించమని రుద్రునితో మొరబెట్టుకొనిరి. రుద్రుడు ప్రజాపతిని బాణముతో కొట్టగా, అతని రేతస్సు భూమిపైపడినది. యజ్ఞమునందు నిరుపయోగద్రవ్యశేషము ఉండరాదని భావించిన దేవతలు ఆ రేతస్సు

తీసి వేయమని భగుని ఆదేశించగా ఆ రేతస్సుకు దక్షణ దిశగానున్న భగుడు ఆ రేతస్సును గ్రహించి చూడగానే నేత్రములు పోయినవి. దేవతలు తిరిగి పూష దేవతకు ఇవ్వగా అతడు దానిని నోటితో గ్రహించెను. పూషకు (సూర్యుడు) దంతములు పోయినవి.

ఈ కథాంశమును గ్రహించి కొద్ది మార్పుతో గోపథ బ్రాహ్మణమునందు 2-1 ఇట్లు చెప్పబడినది.

ప్రజాపతి యజ్ఞము చేయుచూ హోమ భాగము రుద్రునకు సమర్పించక అవమానించెను. రుద్రుడు కోపించి అతనిని సంహరించి భగుని అంధునిగా చేసెను. పూషను పళ్లురాలగొట్టెను.

ఇదే కథ గుప్తుల కాలమునకు ముందు **400 A.D.**లో దక్షయజ్ఞకథగామహాభారతమునందు 12-282-283-16 నుండి 13 వరకు వ్రాయబడినది. వేదములో చెప్పబడిన రుద్రుడే, పురాణకాములో శివుడుగా మార్చబడినాడు. ఇతర పురాణములందును ఇదే కథ అనుసరించబడినది.

| | | |
|---|---|---|
| మత్స్యపురాణం | - | 12 అధ్యాయం |
| పద్మపురణం | - | సృష్టిఖండం 5 |
| కూర్మపురాణం | - | 11-15 అధ్యాయం |
| బ్రహ్మాండపురాణం | - | 31 అధ్యాయం |
| బ్రహ్మపురాణం | - | 39 అధ్యాయం |

ఋగ్వేదమునందు చెప్పబడిన కథే, శతపథ బ్రాహ్మణం 1-7-4; ఐతరేయ బ్రాహ్మణం 3-33 తాండ్య మహాబ్రాహ్మణం 8-2-10 నందు చెప్పబడినది.

కాళిదాసమహాకవి కుమార సంభవమను కావ్యమునందు సతీదేవి తనకు జరిగిన అవమానము భరించలేక యోగాన్ని సృష్టించి అందు భస్మమైనట్లు వ్రాసెను.

సతీదేవి శవమును శివుడు భరించి తిరుగుతుండగా ఆమె అవయవములు 18 చోట్ల పడి శక్తిపీఠములైనట్లు ఒక పురాణమునందును, ఆమె శవము విష్ణువు తన చక్రముచే 51 ఖండములు చేయగా, అవి పడిన స్థలములు శక్తి పీఠములైనట్లు మరొక పురాణమునందు చెప్పబడినది.

దేవీ భాగవతం - 7-30
కాళికాపురాణం - 18 నందు
ఈ విధముగానే కలదు.

## శక్తిపీఠముల ఆవిర్భావ పురాణ కధ

దక్షుడు, ప్రజాపతులలో ఒకడు. ఇతడు బ్రహ్మకుడి బొటనవ్రేలి నుండి పుట్టెను. బ్రహ్మ ఎడమ బొటనవేలి నుండి పుట్టిన ధరణిని వివాహమాడెను. వీరికి 50 మంది కుమార్తెలు, 5 గురు కుమారులు జన్మించిరి.

వీరిలో సతీదేవి పెద్దకుమార్తె. శివుని భార్య. ఒకనాడు దక్షుడు యజ్ఞము చేయుచూ శివుని ఆహ్వానించలేదు. దేవతలందరూ హితబోధ చేసినను వినలేదు. చంద్రుని ద్వారా సతీదేవి తండ్రి యజ్ఞవార్త విని శివుడు నివారించిననూ, అచటకు వెళ్లి అవమానము పొందెను.

అవమానము భరించలేక యోగాగ్ని సృజించి అందు ఆత్మాహుతి గావించుకొనెను. ఇదివిని శివుడు మహాక్రోధముతో దక్షయజ్ఞ స్థలమునకు వచ్చి, దక్షుని సంహరించి, తన గణములతో సర్వనాశనము చేసి, దహించుకొని పోవుచున్న సతీదేవియొక్క "చిత్కళ"ను, భుజముపై ధరించి, హా! సతీ! అనుచూ భ్రాంతిచిత్తుడై, నానాదేశములు తిరుగసాగెను.

విష్ణువు తన ధనుర్బాణములతో సతీదేవి చిత్కళా దేహమును ఖండించసాగెను. ఆ అవయములు పడిన చోట్లలో హరుడు

నానారూపధరుడై నివసించెను. అచ్చట ఆ స్థానములందు 'పరాశక్తి' నివసించునని, అచ్చట చేయు పురశ్చరణలు, మంత్రములు సిద్ధించునని, విశేషముగా "మాయాబీజము" సిద్ధించునని శివుడు తెలిపెను.

శివుడు ఆయా స్థానములందు జపయోగ సమాధి నిష్ఠుడై కాలము గడుపసాగెను. అమ్మవారి అవయములు పడినచోట్లు "శక్తిపీఠము"గా ప్రసిద్ధి పొందినది. -దేవీ భాగవతం 7-30-40

శక్తిపిఠం అనునది మాతృశక్తి అవయవంపడిన చోటుగా భావిస్తూ, అచ్చట శివుని లింగస్వరూపునిగా పితృభావముతో - భైరవునిగా ఆరాధిస్తూ, ప్రపంచానికి మూలకారణంగా పార్వతీ పరమేశ్వరులను మాతాపితరులుగా భావించడంగా జరుగుతోంది.

లింగపూజ అనునది జననానికి కారణమైన తండ్రికి చిహ్నముగా, దేవతగా భావిస్తూ శిశ్న రూపముగా ఆరాధించేవారు. ఇది వేదకాలం నుండి వస్తున్నది.

మరొక ప్రాణికి జన్మనిచ్చిన తల్లిని మాతృదేవతగా భావిస్తూ అందుకు ప్రతీకగా 'యోని' ఆకారాన్ని పూజించడం భారతదేశంలో ప్రాచీన కాలం నుంచీ ఉన్నది.

మొహంజదారో తవ్వకాలలో లభించిన అవశేషాల ఆధారంగా పరిశీలిస్తే శివ-శక్తి ఆరాధనలు కేవలం మనుష్య రూపాలలోనే గాక ప్రతీకాత్మకంగా ఒక వస్తువుయందు ఆ భావన ఆపాదించుకొని పూజించేవారు.

లింగాన్ని పూజించేవారిని "శిశ్నదేవా:" అని పిలచేవారని ఋగ్వేదం 7-21-5 లో ఉంది.

"మా శిశ్నదేవా: అపి గుర్రుతంన:" అని ఋగ్వేదంలో ఒకచోట ఉన్నది. అనగా లింగపూజకులు, వచ్చి మా కార్యక్రమమును భంగపరచ కుండుగాక అని వశిష్ఠుడు అంటాడు. యోనిపూజ ఆధారంగానే స్త్రీ దేవతకు, "భగవతి" అని, పురుషుదేవునకు "భగవంతుడు" అనే పేర్లు వచ్చాయి.

పుట్టిన శిశువులకు ప్రాణధారకంగా స్తన్యము తల్లి పోషించును కావున "స్తనములు" కూడా పవిత్రముగా భావించబడేవి "లింగము - యోని - స్తనములు" ముఖ్య పూజ అవయవములుగా భావించేవారు.

స్తనాకారములోనున్న పర్వతములపై దేవతామూర్తులను పూజించడం, యోనికుండములను, స్తనకుండములను అర్చించడం ప్రాచీనకాలంనుంచీ ఉన్నది.

గుప్తయుంగం కంటే (క్రీ॥ శ॥ 4వ శతాబ్ది) ముందు రచన 'మహాభారతం'లో 3 శక్తి పవిత్రస్థానములు చెప్పబడ్డాయి)

మహాభారతం - వనపర్వం - తీర్థయాత్రాధ్యాయంలో శక్తి స్థానములు చెప్పబడ్డాయి. పంచనద ప్రాంతంలో (పంజాబ్) భీమస్థానము, ఉద్యతపర్వత శిఖరము వద్ద యోనిద్వారము, గిరిశిఖరంపై స్తనకుండము మహాభారతం -3-82-, 83-85, 3-93; 3-151,153లో పవిత్ర స్థానములుగా చెప్పబడ్డాయి.

1. **శ్లో॥ అథపంచనదం గత్వానియతో నియతాశన:**
**తతో గచ్ఛేత్ రాజేంద్ర భీమాయా: స్థానముత్తమం**
**తత్ర స్నాత్వాతు యోన్యాంవై నరోభారతసత్తమ**
**గవాంశతసహస్రస్య ఫలం ప్రాప్నోతి మానవ:॥**

2. శ్లో॥ ఉద్యంతం చ తతోగచ్ఛేత్ పర్వతంగీతనాదితం
యోనిద్వారంచ తత్రైవ విశృతం భరతర్షభ
తత్రాభిగమ్య ముచ్యంతే పురుషా యోనిసంకటాత్

3. శ్లో॥ శిఖరంవై మహాదేవ్యా గౌర్యాస్త్రైలోక్యముత్తమం
సమారుహ్యా నరశ్రేష్ఠ స్తనకుండేషు సంవిశేత్
స్తనకుండముప స్పృశ్య వాజపేయఫలం లభేత్
తత్రాభిషేకం కుర్వాణః పితృదేవార్చనే రతః
హయమేధమవాప్నోతి శక్రలోకంచ గచ్ఛతి ॥

ఈ మూడు స్థానములు శక్తిస్థానములుగానే గుర్తించబడినవి. "మార్కండేయపురాణం" అర్వాచీన శక్తియపురాణం ఇందు 91-10-45లో హిమాచలంలో భీమాదేవి శక్తి గూర్చి చెప్పబడింది.

చైనాయాత్రికుడు హుయాన్‌త్సాంగ్ కాలంలో 7వ శతాబ్దిలో గాంధారంలో (ఆఫ్ఘనిస్తాన్-రావల్పిండి, పెషావర్ ప్రాంతం) పలూశ అనే గొప్ప పర్వతం ఈశ్యనమున 15 కి॥మీ దూరంలో మహేశ్వరుని భార్య భీమాదేవి ఒక గాఢనీలశిలగా పూజింపబడుతూ ఉండేదట. భారతదేశం నలుమూలలనుంచి యాత్రీకులు వచ్చి ఈ స్వయంభూశిలను అర్చించేవారట.

తీర్థికలు (యోగినులు) శరీరమంతటా వీభూతి పూసుకుని వారం రోజులు ఉపవాసం ఉండి శక్తిపూజలు చేసేవారట.

## అష్టాదశపురాణాలు - అష్టాదశ శక్తిపీఠాలు

శక్తి పీఠాలకు కారణమైనది "సతీదేవి అంగపతనం" - ఈ సంఘటనకు కారణమైనది "దక్షయజ్ఞనాశనం" - దక్షయజ్ఞ విధ్వసనం గూర్చి

| | | |
|---|---|---|
| మత్స్యపురాణం | - | 12 అధ్యాయం |
| కూర్మపురాణం | - | 1-15 |
| పద్మపురాణం | - | సృష్టిఖండం - 5 |
| బ్రహ్మాండపురాణం | - | 31 |
| బ్రహ్మపురాణం | - | 39 |
| మహాభారతం | - | 12-282 |
| భాగవతం | - | 4-4-23 నుండి 34 |

పురాణములు పేర్కొన్నాయి. వీటిలో శక్తిపీఠాలను గూర్చి చెప్పినవి కొన్ని మాత్రమే. అన్నిపురాణాలు అష్టాదశ శక్తిపీఠాలగూర్చి చెప్పలేదు. దక్షయజ్ఞ వినాశనం వరకే చెప్పాయి.

లింగపురాణంలో మొదటి ఖండం కేదార ఖండం - ఇది దక్షయజ్ఞ గాథతోనే ప్రారంభమయింది. యజ్ఞవిధ్వంసనం తరువాత దక్షుణ్ణి శివుడు అనుగ్రహించడం వరకే చెప్పబడింది. శక్తిపీఠాల ప్రస్తావన లేనేలేదు.

శివపురాణంలో దక్షయజ్ఞ వినాశనం ఉన్నది. శక్తి పీఠాల ఆవిర్భావం గూర్చి లేదు.

భాగవంతలో దక్షయజ్ఞగాథ ఉన్నది. శక్తిపీఠాల ప్రాదుర్భావ సంగతి లేదు.

బ్రహ్మవైవర్త పురాణం - నారదీయిపురాణాలలో శక్తిపీఠాలను గూర్చి లేదు.

తంత్ర సాహిత్యంలో ప్రథమ తరానికి చెందిన కొన్ని తంత్రశాస్త్రములు 4 పీఠాలు మాత్రమే ఉల్లేఖించాయి. బౌద్ధానికి చెందిన సహజయాన మార్గంలో "చతుష్పీఠ తంత్రం" అనే గ్రంధం ఉన్నది. ఇది ప్రాచీన ప్రతినుంచి 1145 A.D.లో కాపీప్రతి తయారుచేసినట్లు

తెలుస్తున్నది. ఇది నేపాల్‌లోని దర్బార్ లైబ్రరీలో వ్యాఖ్యానసహితంగా యున్నది.

ఇందు ఆత్మపీఠం - పరపీఠం - యోగపీఠం - గుహ్యపీఠం అనే నాలుగు పీఠాలు చెప్పబడ్డాయి. వజ్రసత్త్వుడు యోగినులతో చేయు మైధునక్రియ విశేషములు వివరించబడ్డాయి. ఒరిస్సాలోని జాజ్‌పూర్‌వద్ద చతుష్పీఠ పర్వతమున్నది.

చతుష్పీఠ భావన బౌద్ధంనుంచే బ్రాహ్మణులు స్వీకరించారని పరిశీలకులు చెపుతున్నారు. వజ్రసత్వ బుద్ధుడు వజ్రధాత్వేశ్వరితో సంయోగంలో ఉన్నప్పుడు చెప్పిన మొదటి శ్లోకం ఇది అని "చండమహారోషణ తంత్రం"లో చెప్పబడినది.

శ్లో॥ భావాభావవినిర్ముక్త శ్చతురానంద తత్పర: ।
నిష్ప్రపంచ స్వరూపోహం సర్వసంకల్ప వర్జిత: ॥

చతురానందమనగా, పరిరంభ - చుంబన - పిష్ట - నఖక్షతములు

బౌద్ధానికి చెందిన "హేవజ్రతంత్రం" A.D. 693 సం॥నికి కొద్ది కాలం ముందు రచించబడింది. దీని రచయిత పద్మవజ్రుడు. ఇందు 4 పవిత్ర స్థానములు పీఠములుగా చెప్పబడ్డాయి. 1. జాలంధర, 2. ఉడ్డీయాన, 3. పూర్ణగిరి, 4. కామరూప స్థానములు.

ఇదే సంప్రదాయాన్ననుసరించి తరువాత కాలంలో రచించిన "కాళికాపురాణం" 4 పీఠాలు 4 దశల్లో ఇలా చెప్పబడ్డాయి.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ఓఢ్రపీఠం | - | కాత్యాయిని, జగన్నాథులు | - | పశ్చిమదిశ |
| 2. | జాలశైల | - | చండి, మహాదేవులు | - | ఉత్తరదిశ |
| 3. | పూర్ణశైల | - | పూర్ణేశ్వరి, మహానాథ | - | దక్షిణదిశ |
| 4. | కామరూప | - | కామేశ్వరి, కామేశ్వరులు | - | తూర్పుదిశ |

ఇందు చెప్పబడిన ఓఢ్ర అనేది, ఉడ్డీయాన పీఠానికి తప్పుడుగా చెప్పబడినది. లేదా కూట సృష్టికావచ్చు. దిశకూడా కుదురుటలేదు.

కామరూప పీఠం గూర్చి దాని హద్దులు గూర్చి "యోగినీ తంత్రం" 11వ పటలంలో ఇలా చెప్పబడింది. ఇది ప్రస్తుతం అస్సాంలోని గౌహతి వద్ద నున్న కామాఖ్యా ప్రాంతం.

**శ్లో॥ నేపాలస్య కాంచనాద్రిం బ్రహ్మపుత్రస్య సంగమం**
**కరతోయాం సమారభ్య యావద్దిక్కర వాసినీం ।**
**ఉత్తరస్యాం కంజగిరి: కరతోయాతు పశ్చిమే**
**తీర్థ శ్రేష్ఠా దిక్షునదీ పూర్వస్యాంగిరి కన్యకే ।**
**దక్షిణే బ్రహ్మపుత్రస్య లాక్షాయా: సంగమావధి :**
**కామరూప ఇతిఖ్యాతి: సర్వశాస్త్రేషు నిశ్చిత: ॥**

ఈ శ్లోకంలోని హద్దులు ప్రస్తుతం ఈ పేర్లతో ఇలా ఉన్నాయి.

కాంచన అన్నది కాంచనంగా పర్వతం - దిక్షు అన్నది అస్సాంలో ఈశాన్యదిశన సదియావద్దనున్న దిక్‌రాంగ్ - శివ్‌సాగర్‌వద్ద బ్రహ్మపుత్ర వద్ద ఉన్నది - లాక్షా అనునది మైమెన్‌సింగ్ జిల్లాలోని బ్రహ్మపుత్ర స్థానం. - కరతోయా అనునది ఉత్తరబెంగాల్‌లోని పబ్నాజిల్లాలో యమునావద్ద కలదు.

కామరూపం 4 ప్రాంతములుగా విభజింపబడి ఆనాడు ఇలా ఉండేది. 1. కామ, 2. రత్న, 3. భద్రలేక సువర్ణ, 4. సౌమార.

కామరూపము, కుబ్జికాపీఠముగా కాళికా పురాణములో 62, 58లో చెప్పబడింది.

మరొక బౌద్ధగ్రంథం "సాధనమాల"లో 4 పీఠాలు ఇలా చెప్పబడ్డాయి. 1. ఉడ్డీయాన, 2. పూర్ణగిరి, 3. కామరూప లేదా కామాఖ్య, 4. శ్రీహట్ట లేదా సిరిహట్ట.

ఇందు సిరిహట్ట అనునది జాలంధర పీఠమునకు ప్రత్యామ్నాయంగా చెప్పబడింది. జాలంధరపీఠ నామమే బాగా ప్రఖ్యాతిలో ఉన్నట్లు 16వ శతాబ్ది చివరిలో "అబుల్ ఫజల్" రచించిన "ఆయినే-ఇ-అక్బరీ లో ఉల్లేఖించబడింది.

అక్బర్ (1556-1605) పరిపాలనా కాలంలో పంజాబ్‌లోని 'నాగర్‌కోట' ఒక పర్వతంపై నున్నపట్టణమని కోటను కాంగ్రా అనేవారని అచ్చట "మహామాయా" శక్తి ఉండేదని సుదూర ప్రాంతాలనుంచి అనేక మంది భక్తులు వచ్చేవారని అబుల్‌ఫజల్ వ్రాశాడు. భక్తులు కొందరు తమ శిరస్సులను, నాలుకలను బలిగా సమర్పించేవారట. మహాదేవుని భార్య అయిన సతీదేవి తన శరీరమును 4 భాగములుగా ఖండించుకొనగా తల మరికొన్ని భాగములు కాశ్మీర్ లోను, కామరాజ్‌లోను పడ్డాయట. ఈమె శారదగా పిలువబడుచున్నది. దక్కన్‌పీఠభూమిలోని బీజాపూర్‌వద్ద కొన్ని అవయవములు పడగా తుల్జా భవానిగా ప్రఖ్యాతి పొందింది.

కొన్ని భాగములు కామరూపమునకు తీసుకురాగా కామాఖ్యగా పేరుపొందింది. జాలంధరియందు సమీపంలో కొన్ని జ్వాలలు భూమినుంచి ఎగసిపడేవి అక్కడ గుడి నిర్మించగా అనేకమంది భక్తులు వచ్చేవారు.

16వ శతాబ్దానికి 4 పీఠదేవతలుగా 1. ఉత్తర కాశ్మీర్‌లోని సర్దివద్ద శారద, 2. బీజాపూర్‌వద్ద తుల్జాభవాని, 3. కామరూపవద్ద కామాఖ్యా, 4. పంజాబ్‌లోని నాగర్‌కోటవద్ద జాలంధర పీఠం.

అబుల్ ఫజల్ ఉడ్డీయాన పీఠమునకు ప్రత్యామ్నాయముగా కాశ్మీర్ చెప్పాడు. జాలంధరి పీఠమును చెప్పకుండా సమీపంలోని జ్వాలముఖిని గూర్చి వ్రాశాడు.

A.D. 1030 లో 'అల్‌బెరూని' యాత్రికుడు వ్రాసిన భారతదేశం గ్రంథంలో - "కాశ్మీర్ నుంచి బోలోర్ పర్వతాల వైపు రెండు మూడు రోజులు ప్రయాణంచేస్తే అక్కడ శారద అనబడే చెక్కప్రతిమ కలదు. అనేకమంది యాత్రికులు వచ్చేవారు".

కల్హాణుడు తన "రాజతరంగిణి" అనే కాశ్మీరరాజ చరిత్ర గ్రంథంలో శారదా దేవాలయం గూర్చి 8-2556, 2706 శ్లోకాలలో వివరించాడు.

4 పీఠాలలోనూ ప్రాముఖ్యమైనదీ, వివాద రహితమైనదీ కామరూప పీఠం. తాంత్రిక సంస్కృతికి కామాఖ్య ఎంతో మూలకేంద్రంగా భాసించింది. కామరూప పదమే, కామ, కామాఖ్యాగా రూపాంతరం చెందింది. అయితే మహాభారతంలోని వనపర్వంలో తీర్థయాత్ర విభాగంలో కామరూప ప్రసక్తి లేదు. సమీపంలోని గౌరీశిఖరం వద్దనున్న 'స్తనకుండం' ప్రసక్తి కూడా లేదు.

చైనాయాత్రికుడు హుయాన్ త్సాంగ్ (7 శతాబ్ది) కామరూప రాజైన భాస్కర వర్మ (600-50 ఎ.డి.) ఆస్థానంలో కొంత కాలం ఉన్నాడు. అయితే కామాఖ్య గూర్చి ఏమీ వ్రాయలేదు. కారణం హుయాన్‌త్సాంగ్ సమయానికి అంత ప్రాముఖ్యత పొందలేదు.

ప్రాచీన అస్సాంలో మాతృదేవతారాధన కొన్ని ప్రాథమిక ఆదిమ ఆటవిక జాతులతో ప్రాచుర్యంగా ఉండేది.

అస్సాంలోని చుతియా జాతివారి మతజీవితం పరిశీలిస్తే కొన్ని విషయాలు తెలుస్తాయి. వీరు కాళిని వివిధ రూపాలలో అర్చించేవారు. వారి పూజారులు బ్రాహ్మణులుకాదు, ఆటవికులైన దివోరీలు. వారి అభిమాన కాళీరూపం "కెసాయిఖాతి" (పచ్చిమాంసము తనునది) నరబలి ఆమెకు సమర్పించేవారు. అనంతరం అహోం తెగవారు వీరిని

జయించినపుడు నరబలులు మరింతగా కొనసాగాయి. తప్పుచేసినవారికి తీవ్ర శిక్షలు, బలి విధించేవారు. బలినిచ్చే వ్యక్తిని ముందుగా బాగా ఆరోగ్యంగా, బలంగా ఉండటానికి ఆహారం బాగా ఇచ్చి దేవతాప్రీతికి బలిపశువుగా మేపేవారు. వీరిని "నదియా"లోని రాగి దేవాలయంలో శిరచ్ఛేదం చేసి బలి ఇచ్చేవారు.

ఈ నరబలులు ఇతర తెగలైన, తిప్పెరులు - కచారీ - కొచ్చె - జైంతియా మొ॥ అస్సాం ఆటవిక జాతులవారు ఆచరించేవారు. "మాలతీ మాధవం" అనే సంస్కృత నాటకంలో భవభూతి శ్రీశైలక్షేత్రం కాపాలికులకు కేంద్రస్థానమని, అచట శివుని ఎంతో భక్తితో ఆరాధించేవారని, మధ్యప్రదేశ్‌లోని నర్వార్‌వద్ద పద్మావతి స్థానంలో (పదమ్ పవాయ) చాముండా శక్తిని ఆరాధించేవారని తెలియజేశాడు.

గాంధార - జలంధర - ఉడ్డీయాన - కాశ్మీర 4 పీఠములు వాయవ్య భారతదేశంలో తంత్రశాస్త్ర కేంద్రాలుగా విలసిల్లాయి. చైనాయాత్రికుడు హుయాన్‌త్సాంగ్ కాలానికి గాంధారం శక్తిపూజ కేంద్రంగా బాగా ప్రాచుర్యం పొంది ఉడ్డీయానం మాత్రం క్షీణించసాగింది. కారణం ఉడ్డీయాన శాఖ తాంత్రికులు పిరికివారు, మోసగాళ్ళు అయి క్షుద్రశక్తులకు, బలహీనతలకు లోనవడమే. వారు గ్రంథాలు చదివేవారుగాని, బాగా అధ్యయనంచేసేవారు కాదట. బౌద్ధానికి చెందిన మారీచి, కురుకుల్లా లను కూడా కాళీతో అభేదంగా భావించి వారినికూడా కొలిచేవారని "తంత్రసార" అనే గ్రంథంలో చెప్పబడింది.

బౌద్ధానికి చెందిన పద్మసంభవుడు యోగాచార బౌద్ధానికి ప్రసిద్ధ దార్శనికుడు. టిబెట్‌లో బౌద్ధం పరిఢవిల్లడానికి 787 A.D.లో బసమ్-యాస్ బౌద్ధ మఠనిర్మాణానికి ముఖ్యకారకుడు. ఇతడు శాంత రక్షితుడనే మరొక బౌద్ధ సన్యాసితో కలసి బౌద్ధ ప్రచారం నిర్వహించాడు.

పద్మసంభవుని తండ్రి ఇంద్రభూతి ఉడ్డీయానపీఠానికి అధిపతిగా ఉండి "జ్ఞానసిద్ధి" మొ॥ తంత్రశాస్త్ర గ్రంథాలు రచించాడు. ఇంద్రభూతి సోదరి "లక్ష్మీకర", "అధ్వయసిద్ధి" అనే బౌద్ధ తంత్ర శాస్త్ర గ్రంథం రచించింది.

వాయవ్య భారత దేశంలో టర్కిష్ - ముసల్మానులు ఆక్రమించి వ్యాపించినపుడు 10వ శతాబ్ది నుంచి, గాంధారాది ప్రాంతాలలో తాంత్రిక సంస్కృతి క్షీణించసాగింది.

భారతదేశంలో నాలుగు దిశలా 4 పీఠాలు వెలసిల్లేటప్పుడు. కాలాంతరంలో సప్తపీఠాలు ఏర్పడినట్లు అదే కాళికాపురాణం తెలియజేస్తున్నది.

| | | | |
|---|---|---|---|
| 1. | దేవీకూటం | - | బెంగాల్ - దీనాపూర్ జిల్లాలో ఉన్నది |
| 2. | ఉడ్డీయానం | - | తొడలుపడినచోట - కాత్యాయని |
| 3. | కామగిరి | - | అస్సాంలోని గౌహతి - యోనిపీఠం |
| 4. | దిక్కారవాసిని | - | అస్సాంతూర్పు సరిహద్దు - నాభీపీఠం |
| 5. | జాలంధర | - | పంజాబ్ - చండీదేవి - స్తనపీఠం |
| 6. | పూర్ణగిరి | - | పూర్ణేశీ - కంఠం భుజపీఠం |
| 7. | కాంతా | - | అస్సాం సరిహద్దు సంధ్యాప్రాంతం - లలితా |

"ఆనందార్ణవ తంత్రం" అనే గ్రంథంలో 3 పీఠాల ప్రసక్తి ఉన్నది. ఈ మూడు సంఖ్య ఎంతో పవిత్రంగా ఆకాలంలో ఇతర దేశాల్లో కూడా భావించేవారు.

| | | | |
|---|---|---|---|
| 1. | భారతదేశంలో | - | త్రిమూర్తులు, త్రిరత్నములు, త్రిభువనములు, త్రిగుణములు |
| 2. | బాబిలోనియన్లకు | - | అను-బెల్-ఇయా లు అనబడే త్రిమూర్తులు |

4. ఈజిప్షియన్లకు - ఒసిరిస్-ఐసిస్-హోరుస్-త్రిమూర్తులు

"ఆనందార్ణవతంత్రం"లో పీఠత్రయశ్లోకం

**శ్లో॥ విద్యాఖండత్రయోపేతాం త్రిపీఠాంత్రిదళాంతరే ।**
**కామరూపక - జాలంధ్ర - పూర్ణభూపుర సంజ్ఞకాన్॥**

8వ భాగం - 3

క్రీ॥ శ॥ 1052 కి ముందు రచించబడిన ప్రసిద్ధ తంత్రగ్రంధం "రుద్రయామళం"లో, 10 ముఖ్యపీఠములు చెప్పబడ్డాయి.

| | |
|---|---|
| 1. కామరూప | 6. జ్వాలంతి |
| 2. జాలంధర | 7. మాయావతి |
| 3. పూర్ణగిరి | 8. మధుపురి |
| 4. ఉడ్డీయాన | 9. అయోధ్య |
| 5. వారణాసి | 10. కంచి |

'రుద్రయామళం' 1052 A.D. కంటే ముందుదని చెప్పడానికి, 1052 A.D.లోని "బ్రహ్మయామళం' లిఖిత ప్రతిలో రుద్రయామళం ఉల్లేఖించబడటమే సాక్ష్యం.

"కులార్ణవ తంత్రం"లో 18 పీఠాలు చెప్పబడ్డాయి.

| | |
|---|---|
| 1. ఉడ్డీయాన | 10. మగధ |
| 2. దేవీదాయ్‌కోట | 11. మేఖల |
| 3. హింగుళ | 12. అంగ |
| 4. కోటముద్ర | 13. వంగ |
| 5. జాలంధర | 14. కళింగ |
| 6. వారణాసి | 15. సింహళ |
| 7. అంతర్వేది | 16. స్త్రీరాజ్య |

8. ప్రయాగ
9. మిథిల
17. రాధ
18. గౌడ

క్రీ॥ శ॥ 16వ శతాబ్దిలో రచించిన "జ్ఞానార్ణవ తంత్రం"లో ముఖ్యమైనవి 8 పీఠాలే చెప్పబడ్డాయి.

1. కామరూప
2. మలయ
3. కౌళగిరి
4. కులాంతక
5. చౌహార
6. జాలంధర
7. ఉడ్డీయాన
8. దేవీకూట

"కుబ్జికా తంత్రం"లో, "ప్రాణతోషిణీ తంత్రం"లో 42 శక్తిపీఠాలు చెప్పబడ్డాయి

1. కామరూప
2. మధుపురి
3. కాశి
4. గోరక్షకారిణి
5. హింగుళ
6. జాలంధర
7. జ్వాలాముఖి
8. నాగరసంభవ
9. రామగిరి
10. గోదారి
11. నేపాల
12. కర్ణసూత్ర
13. మహాకర్ణ
14. అయోధ్య
15. కురుక్షేత
16. సింహళ
17. మణిపుర
18. హృషీకేశ
19. ప్రయాగ
20. బదరి
21. అంబిక
22. వర్ధమాన
23. త్రివేణి
24. గంగాసాగర
25. నారికేళ
26. విరజా
27. ఉడ్డీయాన
28. కమలా
29. విమల
30. మహిష్మతి
31. వారాహి
32. త్రిపుర
33. వాగ్మతి
34. నీలవాహిని
35. గోవర్ధన
36. వింధ్యగిరి
37. కామరూప
38. ఘంటాకర్ణ
39. హయగ్రీవ
40. మాధవ
41. క్షీరగ్రామ
42. వైద్యనాథ

క్రీ॥ శ॥ 1607 లోని "తంత్రసార" - "జ్ఞానార్ణవ తంత్రం" లోని 24వ పటలంలో "పంచాషట్పీఠ విన్యాసం" గా, 50 పీఠములు చెప్పబడ్డాయి.

| | | |
|---|---|---|
| 1. కామరూప | 18. చంద్రపుర | 35. క్షీరిక |
| 2. వారణాసి | 19. శ్రీపీఠ | 36. హస్తినాపుర |
| 3. నేపాల | 20. ఓంకార | 37. ఉడ్డీశ |
| 4. పౌంద్రవర్ధన | 21. జాలంధర | 38. ప్రయాగ |
| 5. కాశ్మీర | 22. మాళవ | 39. వింధ్య |
| 6. కన్యాకుబ్జ | 23. కులాంత | 40. మాయాపుర |
| 7. పురస్తిత | 24. అట్టహాస | 41. జాలేశ్వర |
| 8. చరస్థిత | 25. దేవకోట | 42. మలయ |
| 9. పూర్ణశైల | 26. గోకర్ణ | 43. శ్రీశైల |
| 10. అర్బుద | 27. మారుతేశ్వర | 44. మేరుగిరి |
| 11. ఆమ్రతకేశ్వర | 28. విరజ | 45. మహేంద్ర |
| 12. ఏకామ్ర | 29. రాజగృహ | 46. వామన |
| 13. త్రిస్రోత | 30. కొళగిరి | 47. హిరణ్యాపుర |
| 14. కామకోట | 31. ఎల్లోరా | 48. మహాలక్ష్మి |
| 15. కైలాస | 32. కాళేశ్వర | 49. ఉడ్డీయాన |
| 16. భృగు | 33. జయంతిక | 50. ఛాయాఛత్రపుర |
| 17. కేదార | 34. ఉజ్జయిని | |

"పంచాషట్పీఠ రూపిణీ మాం పాహి శ్రీ రాజరాజేశ్వరీ" అనే కృతి శ్రీశ్యామశాస్త్రి సింహేంద్రమధ్యమం రాగంలో రచించారు.

50 పీఠాలను, 51 పీఠాలుగా చెప్పడంకూడా జరిగింది. ఎలాగంటే "మేరుగిరి" పీఠమును 2 పీఠములుగా, మేరుపీఠం - గిరిపీఠంగా చెప్పడం వల్ల 51 పీఠభావన జరిగింది.

వేదములో "శతరుద్రీయ" మంత్రములవల్ల, భగవంతునికి శతనామ స్తోత్రము అనుగ్రహ కారకమవుతుందనే భావన ఏర్పడింది. మొత్తం కలిపితే 9 వస్తే అది శుభప్రదమని సంఖ్యలలో 9 అధిక సంఖ్యయని భావించి 100కి బదులుగా 108 అష్టోత్తర శతనామ రచన జరిగింది. 27 నక్షత్రాలకు 4 పాదముల చొప్పున మొత్త 108 వస్తుంది.

"సనత్ కుమార సంహిత" 31 అధ్యాయం

శివపురాణం
స్కందపురాణం
పద్మపురాణం

మహాభారతం 13-149-17 మొ॥ గ్రంధాలలో శివునికి 108 నామములు, 1008 నామములు ఏర్పడ్డాయి. శాక్తేయంలోకూడా స్త్రీ దేవతలకు, దశమహావిద్యలకు "లలితా సహస్రనామములు" - అష్టోత్తర శతనామములు మొ॥ రచనలు జరిగాయి.

శాక్తేయంలో మాతృశక్తి పూజలో పవిత్రస్థానములుగా, పీఠాలుగా భావిస్తూ మొట్టమొదట సారిగా 108 పీఠ స్థానముల గూర్చి "మత్స్య పురాణం" 13వ అధ్యాయంలో చెప్పబడింది. ఇందు రాధా, పురుషోత్తమ (పూరి) మొ॥ చేర్చడంవల్ల మధ్యయుగానికి చెందిన రచనగా నిరూపణ అవుతున్నది.

మరొక కారణం ఏమిటంటే "పూరి" లోని జగన్నాధ దేవాలయ శంకుస్థాపన చోడ గంగరాజైన అనంతవర్మ క్రీ॥ శ॥ 1078-1147 కాలంలో జరిగింది. మాండవ్యపురం (జోధ్‌పుర్‌లోని మండోర్), వైద్యనాధ్ మొ॥ ప్రాచీనమైనవి కావు.

పద్మపురాణంలో సృష్టిఖండంలో బ్రహ్మ భార్యఅయిన సావిత్రికి నానా నామములు చెప్పబడినవి.

దేవీభాగవతం 7-30 అధ్యాయములో అమ్మవారికి పవిత్ర స్థానములు చెప్పబడ్డాయి.

మధ్యయుగానికి చెందిన మహానీలతంత్రం - క్రీ॥ శ॥ 1550 తరువాతదే, బృహన్నీల తంత్రం - ప్రాణతోషిణీ తంత్ర గ్రంథాలలో అమ్మవారి అవయవములు పడి 108 పీఠములు ఏర్పడినట్లు ఇలా చెప్పబడినవి.

| | | | |
|---|---|---|---|
| 1. | విశాలాక్షి | - | వారణాసి |
| 2. | లింగధారిణి | - | నైమిష |
| 3. | లలిత | - | ప్రయాగ |
| 4. | కామాక్షి | - | కాముక లేదా గంధమాదన |
| 5. | కుముద | - | మానస |
| 6. | విశ్వకాయ | - | అంబర |
| 7. | గోమతి | - | గోమంత |
| 8. | కామచారిణి | - | మందర |
| 9. | మదోత్కట | - | చైత్రరథ |
| 10. | జయంతి | - | హస్తినాపురం |
| 11. | గౌరి | - | కన్యాకుబ్జం |
| 12. | రంభ | - | మలయ లేదా అమలపర్వతం |
| 13. | కీర్తిమతి | - | ఏకామ్ర |
| 14. | విశ్వ లేదా విల్వ | - | విశ్వేశ్వర |
| 15. | పురుమాత | - | పుష్కర |
| 16. | మార్గదాయిని | - | కేదార |
| 17. | నంద లేదా మంద | - | హిమాలయ పర్వతములు |
| 18. | భద్రకర్ణికా లేదా భద్రకళిక | - | గోకర్ణం |
| 19. | భవాని | - | స్థాణేశ్వర |
| 20. | విల్వపత్రిక | - | విల్వల లేదా విల్వక |

| | | | |
|---|---|---|---|
| 21. | మాధవి | - | శ్రీశైలం |
| 22. | భద్ర లేదా భద్రేశ్వరి | - | భద్ర లేదా మద్రేశ్వర |
| 23. | జయ | - | వరాహశైలం |
| 24. | కమలా | - | కమలాలయ |
| 25. | రుద్రాణి, కళ్యాణి | - | రుద్రకోటి |
| 26. | కాళి | - | కాలజర |
| 27. | కపిలా | - | మహాలింగ |
| 28. | ముకుటేశ్వరి - మంగళేశ్వరి | - | కోట, కర్కోట |
| 29. | మహాదేవి | - | శాలగ్రామ |
| 30. | జలప్రియ | - | శివలింగ |
| 31. | కుమారి | - | మయాపురి |
| 32. | లలితా | - | సంతాన |
| 33. | ఉత్పలా, ఉత్పలాక్షి | - | సహస్రాక్ష |
| 34. | మహోత్పల | - | హిరణ్యాక్ష |
| 35. | మంగళ | - | గయ |
| 36. | విమల | - | పురుషోత్తము (పూరి) |
| 37. | అమోఘాక్షి | - | విపాశ |
| 38. | పాటల | - | పుండ్రవర్ధన |
| 39. | నారాయణి | - | సుపార్శ్వ |
| 40. | భద్రసుందరి, రుద్రసుందరి | - | త్రికూటం |
| 41. | విపుల | - | విపుల |
| 42. | కల్యాణి | - | మానసాచల, మలయాచల |
| 43. | కోటవి | - | కోటితీర్థం |
| 44. | సుగంధా | - | మాధవవన, మాధవీవనం |
| 45. | త్రిసంధ్యా | - | గోదాశ్రమ, గోదావరి, కుబ్జామ్రక |
| 46. | రతిప్రియ, హరిప్రియ | - | గంగాద్వారం |
| 47. | శివానందా, శుభానందా, సునందా | - | శివకుండం |

| | | | |
|---|---|---|---|
| 48. | నందినీ | - | దేవికానదీ తీరం |
| 49. | రుక్మిణి | - | ద్వారవతి |
| 50. | రాధా | - | బృందావనం |
| 51. | దేవకి | - | మధుర |
| 52. | పరమేశ్వరి | - | పాటల |
| 53. | సీతా | - | చిత్రకూటం |
| 54. | వింధ్యవాసిని | - | విధ్యపర్వతములు |
| 55. | ఏకవీర | - | సహ్యాద్రి పర్వతములు (మహారాష్ట్ర) |
| 56. | చంద్రికా | - | హరిశ్చంద్రా |
| 57. | రమణా | - | రామతీర్థం |
| 58. | మృగావతీ | - | యమునానదీతీరం |
| 59. | మహాలక్ష్మి | - | కరవీరం |
| 60. | ఉమా, రూప | - | వినాయక క్షేత్రం |
| 61. | అరోగా | - | వైద్యనాధం |
| 62. | మహేశ్వరి | - | మహాకాలక్షేత్రం |
| 63. | అభయా | - | ఉష్ణతీర్ధం, పుష్పతీర్థం |
| 64. | అమృత, నితంబా, మృగి | - | వింధ్యగుహలు |
| 65. | మాండవి, మండూకి | - | మాండవ్య, మాండవ |
| 66. | స్వాహా | - | మహేశ్వరపురం |
| 67. | ప్రచండా | - | చాగలాండము, చాగలింగ, వేగల |
| 68. | చండికా | - | అమరకంటక, మకరందక |
| 69. | వరారోహా | - | సోమేశ్వరం |
| 70. | పుష్కరావతి | - | ప్రభాసక్షేత్రం |
| 71. | దేవమాతా | - | సరస్వతి |
| 72. | మాతా, పరా, పావా | - | పారానదీతీరం |
| 73. | మహాభాగా, మహాపద్మా | - | మహాలయా (ఓంకారేశ్వరం) |
| 74. | పింగలేశ్వరి | - | పయోష్ణినదీతీరం |

| | | | |
|---|---|---|---|
| 75. | సింహికా | - | కృతశౌచా |
| 76. | లోలా | - | ఉత్పలావర్తకం |
| 77. | సుభద్రా | - | సింధుసంగమం, శోణసంగమం |
| 78. | మాతాలక్ష్మి, ఉమాలక్ష్మి | - | సిద్ధపురం, సిద్ధవటం, సిద్ధవనం |
| 79. | అంగనా | - | భరతాశ్రమం |
| 80. | విశ్వముఖి | - | జాలంధరం |
| 81. | తారా | - | కిష్కింధ పర్వతం |
| 82. | పుష్టి | - | దేవదారువనం |
| 83. | మేధా | - | కాశ్మీరం |
| 84. | భీమా | - | హిమాలయ పర్వతములు |
| 85. | తుష్టి | - | వస్త్రేశ్వర, విశ్వేశ్వర |
| 86. | శుద్ధి | - | కపాలమోచన |
| 87. | మాతా | - | కాయావరోహణ |
| 88. | ధ్వని, ధారా | - | శంఖోద్ధార |
| 89. | ధృతి | - | పిండారక |
| 90. | కాల, కళ | - | చంద్రభాగానదీ తీరం |
| 91. | శివకారిణి, శివధారిణి సిద్ధిదాయిని | - | అచ్ఛోదం |
| 92. | అమృత | - | బేణ |
| 93. | ఊర్వశి | - | బదరీ |
| 94. | ఓషధి | - | హేమకూటం |
| 95. | కుశోదక | - | కుశద్వీపం |
| 96. | మన్మధ | - | హేమకూటం |
| 97. | సత్యవాదిని | - | ముకుట, కుముద |
| 98. | యశస్కరి, శాంకరి | - | కార్తికేయ |
| 99. | వందనీయా, వందినికా | - | అశ్వత్థ |
| 100. | నిధి | - | వైశ్రవణం |

| | | |
|---|---|---|
| 101. గాయత్రి | - | వ్యాకరణశాస్త్రంలో ఉన్నది (శబ్ద శాస్త్రం) |
| 102. పార్వతి | - | శివస్థలమునందున్నది |
| 103. ఇంద్రాణి | - | స్వర్గం |
| 104. సరస్వతి | - | బ్రహ్మనాలుకయందున్నది |
| 105. ప్రభ | - | సూర్యకాంతియందున్నది |
| 106. వైష్ణవి | - | దేవతాస్త్రీ |
| 107. అరుంధతి | - | పతివ్రత స్త్రీ |
| 108. తిలోత్తమ | - | సౌందర్యవతియైన బాలికలందున్నది |
| 109. బ్రహ్మకళ | - | పురుషుల హృదయం |
| 110. శక్తి | - | సకల ప్రాణులయందు ఉన్నది |

ఇవి 108 దాటి ఉన్నాయి. ఇందులో చాలా భాగం కల్పితములే. ఇందు తీర్థములు, క్షేత్రములు కూడా శక్తిపీఠాలుగా చెప్పబడ్డాయి. చాలా ప్రముఖమైన కామరూపం ఉడ్డీయాన పీఠములను పేర్కొనకపోవడం, రచయిత యొక్క తంత్రశాస్త్ర విముఖతను తెలియజేస్తున్నది. ఈ 108 పీఠ నిర్ణయ రచనా కాలమునాటికి, ఎన్నోవందల సం॥ల క్రితమే కామరూప - ఉడ్డీయాన పీఠములు వెలసినవి.

ఈ 108 పీఠములు మత్స్యపురాణం, దేవీ భాగవతం - పద్మ పురాణాలలో పేర్కొనబడ్డాయి.

ప్రాచీన "శివచరితం" గ్రంథంలో చెప్పబడిన 51 మహాపీఠాలు

| సంఖ్య | పీఠం | అవయవం | శక్తి | భైరవుడు |
|---|---|---|---|---|
| 1. | హింగుళ | బ్రహ్మరంధ్రం | కొట్టరి | భీమలోచన |
| 2. | శర్కార | త్రినేత్రం | మహిషమర్దిని | క్రోధీశ |
| 3. | తార | నేత్రాంశతార | తారిణి | ఉన్మత్త |
| 4. | కరతోయాతట | వామకర్ణం | అపర్ణ | వామేశ |
| 5. | శ్రీపర్వత | దక్షిణకర్ణం | సుందరి | సుందరానంద |
| 6. | సుగంధ | నాసిక | సునంద | త్ర్యంబక |
| 7. | వక్రనాథ | మనస్సు | పాపహర | వక్రనాథ |
| 8. | గోదావరి | వామగండం | విశ్వమాతృక | విశ్వేశ |
| 9. | గండకి | దక్షిణగండం | గండకి | చక్రపాణి |
| 10. | అనల | ఊర్ధ్వదంతం | నారాయణి | సంక్రూర |
| 11. | పంచసాగర | అధోదంతం | వారాహి | మహారుద్ర |
| 12. | జ్వాలాముఖి | జిహ్వ | అంబిక | వటుకేశ్వర |
| 13. | కాశ్మీర | కంఠం | మహామాయ | త్రిసంధ్య |
| 14. | శ్రీహట్ట | మెడ | మహాలక్ష్మి | సర్వానంద |
| 15. | భైరవపర్వత | ఓష్ఠం | అవంతీ | నమ్రకర్ణ |
| 16. | ప్రభాస | అధరం | చంద్రభాగ | వక్రతుండ |
| 17. | ప్రభాసఖండ | మర్మం | సిద్దేశ్వరి | సిద్దేశ్వర |
| 18. | జనస్థాన | చిబుక | భ్రామరి | వికృతాక్ష |
| 19. | ప్రయాగ | ద్విహస్తాంగుళి | కమల | వేణిమాధవ |
| 20. | మానసరోవర | వామహస్తార్ధం | దాక్షాయణి | హర |
| 21. | చట్టగ్రామ | దక్షిణహస్తార్ధం | భవాని | చంద్రశేఖర |
| 22. | మిథిల | వామస్కంధం | మహాదేవి | మహోదర |
| 23. | రత్నావళి | దక్షిణస్కంధం | శివ | శివకుమార |
| 24. | మణిబంధ | వామమణిబంధ | గాయత్రి | శంకర |
| 25. | మణివేద | దక్షిణమణిబంధం | సావిత్రి | స్థాణు |

| సంఖ్య | పీఠం | అవయవం | శక్తి | భైరవుడు |
|---|---|---|---|---|
| 26. | ఉజాని | వామకపోణి | మంగళచండి | కపిలాంబర |
| 27. | రణఖండ | దక్షిణకపోణి | బహులాక్షి | మహాకాల |
| 28. | బహులా | వామబాహు | బాహుల | భీరుక |
| 29. | వక్రేశ్వర | దక్షిణబాహు | వక్రేశ్వరి | వక్రేశ్వర |
| 30. | జాలంధర | వామస్తనం | త్రిపురమాలిని | భీషణ |
| 31. | రామగిరి | దక్షిణస్తనం | శివాని | చండ |
| 32. | వైవస్వత | పృష్ఠం | త్రిపుట | శమనకర్మ |
| 33. | వైద్యనాధ | హృదయం | నవదుర్గ | వైద్యనాధ |
| 34. | ఉత్కళ | నాభి | విజయ | జయ |
| 35. | హరిద్వార | జఠరం | భైరవి | వక్ర |
| 36. | కోకాముఖ | కుక్షి | కొకేశ్వరి | కోకేశ్వర |
| 37. | కాంచి | కంకాళం | వేదగర్భ | రురు |
| 38. | కాలమాధవ | వామనితంబు | కాళి | అసితాంగ |
| 39. | నర్మదా | దక్షిణనితంబ | సోనాక్షి | భద్రసేన |
| 40. | కామరూప | యోని | కామాఖ్య | ఉమానంద |
| 41. | మాళవ | వామజాను | శుభచండి | తామ్ర |
| 42. | త్రిస్రోత | దక్షిణజాను | చండిక | సదానంద |
| 43. | జయంతి | వామజంఘ | జయంతి | క్రమదీశ్వర |
| 44. | నేపాల | దక్షిణజంఘ | మహామాయ | కపాలి |
| 45. | త్రిహూత | వామపాదం | అమరి | అమర |
| 46. | త్రిపుర | దక్షిణపాదం | త్రిపుర | నల |
| 47. | క్షీరగ్రామ | దక్షిణపాదాసష్టం | యోగద్యాం | క్షీరఖండ |
| 48. | కాళీఘాట | దక్షిణపాదాంగుళి | కాళిక | నకులేశ |
| 49. | విభాస | వామగుల్ఫం | భీమరూప | కపాలి |
| 50. | కురుక్షేత్ర | దక్షిణసల్ఫం | సంవరి | సంవర్త |
| 51. | వింధ్యశేఖర | వామపాదాంగుళి | వింధ్యవాసిని | పుణ్యాభాజన |

## ఉపపీఠాలు

| సంఖ్య | పీఠం | అవయవం | శక్తి | భైరవుడు |
|---|---|---|---|---|
| 1. | కిరీటకోణం | కిరీటం | భువనేశి | కిరీటిన్ |
| 2. | కేశజాలం | కేశం | ఉమ | భూతేశ |
| 3. | వారణాసి | కుండలం | విశాలాక్షి | కాళభైరవ |
| 4. | ఉత్తరా | వామగండాంశం | ఉత్తరిణీ | ఉత్పాదన |
| 5. | నలస్థానం | దక్షిణగండాంశం | భ్రామరి | విరూపాక్ష |
| 6. | సంహార | దంతాంశం | సురేశీ | సురేశ |
| 7. | నీలాచలం | ఉచ్ఛిష్టం | విమల | జగన్నాథ |
| 8. | అట్టహాస | ఓష్ఠాంశం | ఫుల్లర | విశ్వనాథ |
| 9. | అయోధ్య | కంఠహారం | అన్నపూర్ణ | హరిహర |
| 10. | నందిపూర | హారాంశం | నందిని | నందీశ్వర |
| 11. | శ్రీశైలం | గ్రీవాంశం | సర్వేశ్వరి | చర్చితానంద |
| 12. | కాళీపీఠం | శిరాంశ | చండేశ్వరి | చండేశ్వర |
| 13. | చక్రద్వీప | అస్త్ర | చక్రధారిణి | శూలపాణి |
| 14. | యశోరా | పాణి | యశోరేశ్వరి | ప్రచండ |
| 15. | సతీచల | కరాంశం | సునందా | సునందుడు |
| 16. | బృందావన | స్కందాంశ | కుమారి | కుమారి |
| 17. | గౌరీశేఖర | వస | యుగాద్య | భీమ |
| 18. | నలహాటి | శిరనాళి | శేఫాలిక | యోగీశ |
| 19. | సర్వశైల | కక్షాంశం | విశ్వమాత | దండపాణి |
| 20. | శ్రోణ | నితంబాంశ | భద్ర | భద్రేశ్వర |
| 21. | త్రిస్రోత | పాదాంశ | పార్వతి | ఈశ్వర |
| 22. | లంక | నూపురం | ఇంద్రాక్షి | రాక్షసేశ్వర |
| 23. | కటక | చర్మాంశ | కటకేశ్వరి | వామదేవ |
| 24. | పుండ్ర | లోమా | సర్వాక్షిణి | సర్వ |
| 25. | తెలంగ | లోమఖండం | చండదాయిక | చండేశ |
| 26. | శ్వేతబంధం | భగ్నాంశ | జయ | మహాభీమ |

## *ఋగ్వేదము 10-61-5*

ప్రతివృయస్య వీరకర్మ మిష్నాదనుష్ఠితం ను నర్యో వ్యపాహత్ ।
పునస్తదా వృహతి యత్ కనాయా దుహితురా అనుభృతమనర్వా॥ 5 ॥
మధ్యాయత్ కర్త్వ మభవదభీకే కామంకృణ్వానే పితరియువత్యాం।
మనానగ్రేతో జహతుర్వియంతా సానే నిషక్తం సుకృతస్యయోనౌ॥6॥
పితాయత్ స్వాం దుహితరమధిష్కన్ క్ష్మయారేతం:
సంజగ్మానో నిషించత్ । స్వాధ్యోవా జనయన్ బ్రహ్మదేవా
వాస్తోష్పతిం వ్రతపాం నిరతక్షన్ ॥

## *శతపథబ్రాహ్మణం - మధ్యందినశాఖ 1-6-4*

ప్రజాపతిర్హ వై స్వాందుహితర మభిదధ్యౌ దివం వోషసంవా మిధున్యేనయా స్యామితి । తాంసంబభూవ । తద్వై దేవానామాగ ఆస య ఇత్థం స్వాం దుహితరమ స్మాకం స్వసారం కరోతీతి । తేహ దేవా: ఊచు: । యోయం దేవ: పశూనామీష్టే తి సంఘంవా అయం చరతి య ఇత్థం స్వాందుహితరమస్మాకం స్వసారంకరోతి విధ్యేమమితి । తం రుద్రో భ్యాయత్య వివ్యాధ। తస్యసామి రేత: ప్రచస్కంద। తథేన్నూనం తదాస। .. .....

## *ఐతరేయ బ్రాహ్మణం 3-33*

ప్రజాపతిర్వై స్వాం దుహితర మభ్యధ్యాయ ద్దివ మిత్యన్య ఆహురుషస మిత్యన్యే । తామృశ్యో భూత్వారోహితం భూతామభ్యైత్ । తందేవా అపశ్యన్ నకృతంవై ప్రజాపతి: కరోతీతి । తే తమైచ్ఛన్య ఏనమారిష్యతే తమన్యోన్యస్మిన్నా విందన్। తేషాం యా ఏవ ఘోరతమాస్తన్వ ఆసంస్తా ఏకధా సమభరంస్తా: సంభృతాఏష దేవోభవత్తద స్యైత తద్భూతవన్నామ భవతివై సయోస్యైత తదేవం నామ వేద । తందేవా అబ్రువన్నయం వై ప్రజాపతి రకృతమకరిమం విధ్యేతి । స తథేత్యబ్రవీత్

సవైవో వరం వృణా ఇతి వృణీషేతి । స ఏతమేవ పరమవృణీత పశూనామాధిపత్యం। తదస్యై త్వశుమన్నామ పశుమాన్ భవతి యో స్యై తదేవం నామ వేద। త మాఖ్యాయ త్యా విధ్యత్। స విద్ధ ఊర్ధ్వ ఉదప్రపతతత మేతం మృగ ఇత్యాచక్షతే । స ఉ ఏవ మృగవ్యాధ: స ఉ ఏవ స యా రోహిత్మా రోహిణీ యు ఏవేషు స్త్రికాండా సేవేషు స్త్రికాండా। తద్వా ఇదం ప్రజాపతే రేత: సిక్త మధావత్తత్సరో భవత్ । తేదేవా అబ్రువన్ మేదం ప్రజాపతే రేతో దుషదితి । .....

*గోపథ బ్రాహ్మణం 2-1*

ప్రజాపతిర్వై రుద్రం యజ్ఞాన్నిరతజత్ । సోకా మయత మేయమస్మా ఆకూతి: సమృద్ధిర్యో మా యజ్ఞాన్నిర మాక్షీదితి । స యజ్ఞ మఖ్యాయ మ్యా విధ్య తదావిద్ధం నిరకృంతతత్। తత్ ప్రాశిత్ర మభవత్తదుయ కృత్తద్భాగాయ పర్యహరం స్త్రత్పతీక్షేత । తస్య చక్షు: పరాపతత్తస్మా దాహరంధో వైభగ ఇత్యపిహితం నేచ్ఛేద్య మిచ్ఛతి తత్ సవిత్రే పర్యహరంస్తత్పత్య గృహ్ణాత తస్యపాణీ ప్రతిచ్ఛేద తస్మై హిరణ్యమయౌ ప్రద్యదదు: తస్మాద్ధిరణ్య పాణిరితి స్తుతస్తత్ పూష్ణే పర్యహరంస్తత్ ప్రావ్నాత్తస్య దంతా: పరోప్యంత తస్మాదాహు రదంతక: పూషా పేష్టభాజన ఇతి । ..... ...

***మహాభారతం - 12-283-19***

శ్లో॥ కస్యచిత్త్వథ కాలస్య దక్షనామా ప్రజాపతి:
పూర్వోక్తేన విధానేన యక్షమాణో న్యపద్యత ।
తతస్తస్య మఖం దేవా: సర్వే శక్రపురోగమా:
మహేశ్వర ఉవాచ
దక్షోనామ మహాభాగే ప్రజానాం పతిరుత్తమ:

హయమేధేన యజతే తత్రయాంతి దివౌక సా:॥
ఉమోవాచ -
భగవన్ సర్వభూతేషు ప్రభావాభ్యధికో గుణై:
అజయ్యశ్చాంస్యఘృష్యశ్చ తేజ సాయశసాశ్రియా ।
అనేన తే మహాభాగ ప్రతిషేధేన భాగత:
అతీవ దు:ఖముత్పన్నం వేపథుశ్చ మమానఘ ।
భీష్మ ఉవాచ -
ఏవముక్త్వాతు సాదేవీ తదాపశుపతింపతిం।
తూష్ణీం భూతా భవద్రాజన్ దహ్యమానేన చేతసా
అథ దేవ్యామతం జ్ఞాత్వా హృద్గతం యచ్చికీర్షితం ।
ససమాజ్ఞాపయామాస తిష్ఠ త్వమితి నందినం
తతో యోగబలం కృత్వా సర్వ యోగేశ్వరేశ్వర: ।
తంయజ్ఞం స మహాతేజా భీమై రనుచరై సదా
సహనా ఘాతయామాస దేవదేవ: పినాక ధృక్ ॥

## వివిధ తంత్ర గ్రంధాలలో చెప్పబడిన ప్రాంతాలకు ఆధునిక వ్యవహార నామములు

అచ్ఛోద పీఠం - కాశ్మీర్‌లోని అచ్ఛహవట్

అగస్త్యాశ్రమం - దక్షిణ భారతదేశంలో రెండు-మూడు చోట్ల వ్యవహరింపబడుతోంది. బహుశా మహారాష్ట్ర లోని నాసిక్‌వద్ద 'అగస్తిపురి' కావచ్చు.

అక్షయవట - గయవద్దనున్న ప్రాచీన కాలపు మర్రిచెట్టు

| | | |
|---|---|---|
| అమరేశ | - | నర్మదానదికి దక్షిణాన ఓంకారేశ్వర్‌వద్ద ఉన్నది. ఖాండ్వాకు వాయువ్యదిశలో ఉన్నది (మధ్యప్రదేశ్) |
| అంబిక | - | పశ్చిమ బెంగాల్‌లోని బర్ద్వాన్ జిల్లాలోని అంబికా - కాల్నా |
| అనలపీఠం | - | అహ్మదాబాద్ ప్రాంతంలో నల సరస్సు |
| అంగదేశం | - | తూర్పు బీహార్ ప్రాంతం |
| అంతర్వేది | - | ప్రయాగ, హరిద్వార్‌లవద్ద గంగా-యమునా నదుల సంగమస్థానం |
| అర్బుద | - | రాజస్థాన్‌లోని సిరోహివద్ద మౌంట్ అబూ. |
| ఆర్యావర్తం | - | ఉత్తరప్రదేశ్‌లోని తూర్పుప్రాంతం |
| అశ్వప్రద | - | అస్సాంలోని గౌహతివద్దనున్న అశ్వక్రాంత పర్వతము. |
| అశ్వతీర్థం | - | కనౌజ్‌వద్ద (ఉత్తరప్రదేశ్) గంగ-కాళింది నదుల వద్ద నున్నది. |
| అట్టహాస | - | బెంగాల్‌లోని బీర్‌భూమ్ జిల్లాలోని లభ్‌పూర్ వద్ద నున్నది. |
| అవంతి | - | మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీ ప్రాంతం |
| బాహుదా | - | ఔధ్‌లోని రప్తి వద్ద ధుమేలా ప్రాంతం |
| బహులా | - | బర్ద్వాన్‌వద్ద కత్వా సమీపంలో కేతుగ్రామం |
| బాలిదాంగా | - | బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో ఉన్నది. |
| భద్రకర్ణ | - | నర్మదానదికి దక్షిణానున్న కర్నాలి |
| భైరవపర్వత | - | హుగ్లీ జిల్లాలో ఉన్నది |
| భృగుపురి | - | ఉత్తరప్రదేశ్‌లోని బలియా ప్రాంతం |

| | | |
|---|---|---|
| భృగుతుంగ | - | నేపాల్‌లోని ఒక పర్వతం |
| బీజాపురి | - | ఇదే పూర్ణగిరిపీఠం. ఉస్మానాబాద్‌వద్ద తుల్జా భవాని ఆలయం ఉన్నది. దీనిని ఆయినే - అక్బరీలో అబుల్‌ఫజల్ పేర్కొన్నాడు. |
| బ్రహ్మావర్తం | - | తూర్పు పంజాబ్ ప్రాంతం |
| చంద్రభాగ | - | పంజాబ్‌లోని చీనాబ్‌నది |
| చట్టల | - | తూర్పు బెంగాల్‌లోని చిట్టగాంగ్ |
| చిత్రకూట | - | బందేల్‌ఖండ్ ప్రాంతం |
| దారుకేశ | - | బంకూరాజిల్లాలో ఒకనది |
| దేవికాతటం | - | పంజాబ్‌లోని దీగ్ నది |
| దేవికొట్టం, దేవీకూటం | - | బెంగాల్‌లోని దీనాజ్‌పూర్ జిల్లాలో బాన్‌ఘర్ ప్రాంతం |
| ద్రావిడ | - | తమిళనాడు |
| దుర్గా | - | గుజరాత్‌లోని సబర్మతి ఉపనది |
| ద్వారవతి | - | గుజరాత్‌లోని వాయువ్య కఠియావాడ్ |
| ఏకామ్ర | - | ఒరిస్సాలోని భువనేశ్వర్ |
| ఏలాపురం | - | మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌వద్ద నున్న 'ఎల్లోరా' |
| గండకీనది | - | గంగానదికి ఉపనది. బీహార్‌లోని పాట్నా జిల్లాలో భక్తియార్‌పూర్‌వద్ద కలుస్తుంది. |
| గంధమాదనపర్వతం | - | హిమాలయాల వద్ద బదరికాశ్రమం వద్ద పర్వతము |
| గంగాద్వారం | - | హరద్వార్, హిమాలయాల నుంచి గంగానది మైదాన ప్రాంతం చేరిన స్థలం |

| | |
|---|---|
| గంగాసాగరం | - సాగరదీవులు, బెంగాల్‌లో గంగానది సాగర సంగమం జరుగు ప్రాంతం |
| గౌడదేశం | - బెంగాల్‌లో ముర్షీదాబాద్ జిల్లా, మాల్దాజిల్లాల ప్రాంతం |
| గౌరీశేఖరం | - అస్సాంలోని గౌహతి |
| ఘాటశిల | - బెంగాల్ దగ్గర టాటా నగర్ - ఖర్గపూర్ మధ్య ప్రాంతం |
| గోకర్ణం | - గోవావద్ద కర్ణాటకలో నున్నది. |
| గోమంతం | - గోవా |
| గోరక్షాచారిణి | - నేపాల్‌లోని ఖాట్మండుకు పశ్చిమదిశగా 75 కి॥మీ॥ దూరంలోని గోర్ఖానగరం |
| గోవర్ధనం | - మహారాష్ట్రలోని నాసిక్ వద్దనున్నది |
| హంసతీర్థం | - హిమాలయాలవద్ద కుమాన్ జిల్లాలోని హుంజా, నాగర్ |
| హరతీర్థం | - భువనేశ్వర్ |
| హరీతాశ్రమం | - రాజస్థాన్‌లోని ఉదయపూర్‌వద్ద ఉన్నది |
| హేమకూటం | - ఉత్తర హిమాలయాలు |
| హిమవత్ ప్రాంతం | - ఉత్తంచల్ లోని ఘర్వాల్ వద్దనున్న నందాదేవి పర్వత పంక్తులు |
| హింగ్లజా | - బెలూచిస్థాన్‌లోని హింగూల్‌నది బీబీనానీ అనే శక్తిగా పిలువబడుచున్నది. |
| హిరణ్యపురం | - ఆగ్రాకు 100 కి॥ మీ॥ దూరంలోని హిండేన్ ప్రాంతం రాజస్థాన్ |
| ఇంద్రనీల | - ఇంద్రకీల అనబడే హిమాలయ ప్రాంతం కావ్య |

మీమాంసలో పేర్కొనబడింది.

| | | |
|---|---|---|
| ఇరావతి | - | పంజాబ్‌లోని రావీనది |
| ఉడ్డీశ | - | ఒరిస్సా (ఓఢ్రదేశం) |
| ఉడ్డీయాన | - | వాయవ్య భారతంలోని ఒక ప్రాంతం, లేదా ఓరిస్సాలో ఒక ప్రాంతం |
| ఉజాని | - | బెంగాల్‌లోని బర్ద్వాన్ జిల్లాలో కోగ్రామ్ ప్రాంతం |
| ఉజ్జయిని | - | మధ్యప్రదేశ్‌లో గ్వాలియర్ దగ్గర ఉన్నది |
| ఉత్కళ | - | ఒరిస్సా ప్రాంతం |
| ఉత్పలారణ్యం | - | ఉత్తరప్రదేశ్‌లోని బితూర్ |
| ఉత్తర | - | ఔధ్‌లోని రామ్‌గంగ |
| ఉత్తరకురు | - | ఉత్తరాంచల్‌లోని ఘర్వాల్‌కి ఉత్తర ప్రాంతం |
| ఉత్తరమానస | - | కాశ్మీర్‌వద్ద హర్‌ముఖ్ శిఖరం |
| జాజపురం | - | ఒరిస్సాలోని కటక్ జిల్లాలో ఉన్నది |
| జాలంధర పీఠం | - | కాంగ్డా జిల్లాలోని జ్వాలాముఖి వద్దఉన్నది |
| జాలేశ్వర | - | ఒరిస్సాలోని బాలాసోర్ జిల్లాలో ఉన్నది. |
| జనస్థానం | - | మహారాష్ట్రలోని నాసిక్ వద్ద గోదావరీ ప్రాంతం |
| జప్యేశ్వర | - | బెంగాల్‌లోని జల్‌పాయ్‌గురి జిల్లా |
| జయంతి | - | అస్సాంలోని సిట్‌హాట్ |
| జ్వాలాముఖి | - | పంజాబ్‌లోని కాంగ్డా జిల్లాలో ఉన్నది |
| కాలంజర | - | ఉత్తర ప్రదేశ్‌లోని బందా జిల్లాలో ఉన్నది |
| కాళీఘాట్ | - | కలకత్తాలో ఉన్నది |
| కామగిరిపీఠం | - | అస్సాంలోని గౌహతి ప్రాంతం |

| | | |
|---|---|---|
| కామకోటి | - | అస్సాంలోని నీలాచలపర్వతం |
| కామరాజు | - | కాశ్మీర్‌లోని సర్దిప్రాంతం |
| కనఖల | - | హరద్వార్ సమీపంలో ఉన్నది |
| కాంచీ | - | తిరుపతి నుంచి వెళ్లవచ్చు. తమిళనాడు చంగల్ పట్టు జిల్లా. బెంగాల్‌లోని బీర్‌భూమి జిల్లాలోకొపాయ్‌వద్ద మరొక కాంచీ ఉన్నది. |
| కన్యాకుబ్జం | - | ఉత్తరప్రదేశ్‌లోని ఫరూఖాబాద్ |
| కన్యాశ్రమం | - | తూర్పు భారతదేశంలో చిట్టగాంగ్‌వద్ద కుమీరా ప్రాంతం |
| కరతోయాతటం | - | ఉత్తర బెంగాల్ ప్రాంతంలో బోగ్రా జిల్లాలో ఉన్నది |
| కరవీర | - | దక్షిణ మహారాష్ట్రలో కొల్హాపూర్ |
| కర్కోట | - | అలహాబాద్‌కు 60 కి॥ మీ॥ దూరంలో కర్రా ప్రాంతం |
| కార్తికేయ | - | ఉత్తరాంచల్‌లోని కుమావ్‌జిల్లాలోని అల్మోరా ప్రాంతం (బైజ్‌నాద్) |
| కటకం | - | ఒరిస్సాలోని కటక్ |
| కాశికి | - | బీహార్‌లలో ప్రవహించు ఒక నది 'కోసీ' |
| కాయావరోహణ | - | నకులీశ శైవ సంప్రదాయ సంబంధమైనది. గుజరాత్‌లో దభోయ్ తాలూకా కారవాన్ ప్రాంతం |
| కిరీట | - | బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో లాల్‌బాగ్ వద్ద ఉన్నది. |
| కిష్కింధ | - | జోధ్‌పూర్‌వద్ద కేకింద్ |

కోకాముఖ - నేపాల్‌లోని బారాఛత్ర

క్షీరగ్రామ - బెంగాల్‌లోని బర్ద్వాన్ జిల్లా కత్వావద్ద ఖీర్ గావ్

కుమార - కన్యాకుమారి

కురుక్షేత్ర - తూర్పు పంజాబ్ వద్ద ఠాణేశర్

కుశద్వీపం - ఇతియోపియా

కుశావర్తం - నాసిక్‌వద్దనున్న అరణ్యం, హరద్వార్ వద్దకూడా ఉన్నది

తమోలిప్త - బెంగాల్‌లోని మిడ్నాపూర్ జిల్లాలో తామ్‌లుక్

తారా - బెంగాల్ - బీర్‌భూమ్ జిల్లా నలహాటివద్ద తారాపూర్

త్రిహూత - ఉత్తర బీహార్‌లోని తిర్‌హూట్

త్రికూట - సిలోన్‌లో (శ్రీలంక) ఉన్నది ఉత్తర కొంకణ ప్రాంతంలో మరొకటి ఉన్నది.

త్రిపుర - ఇపుడున్న త్రిపురయే. బెంగాల్‌లోని తిప్పరాహ పర్వతం

త్రిస్రోతనది, పీఠం - ఉత్తర బెంగాల్‌లోని తీస్తానది

త్రివేణి - అలహాబాద్‌వద్ద ఉన్నది కలకత్తా వద్ద ముక్తవేణి

నాభిగయ - ఒరిస్సాలోని జాజ్‌పూర్

నైమిశారణ్యం - ఉత్తర ప్రదేశ్‌లోని సీతాపూర్ జిల్లా నిమ్‌సార్ మరియు మిస్‌రిక్ ప్రాంతములు

నలస్థానం - బెంగాల్‌లోని నల్‌హాటి

నందిపుర - బెంగాల్ - బీర్‌భూమ్ జిల్లా సైంతియా

నర్మదా - అమర్ కంటకవద్ద ఉద్భవించి కాంబే

జలసంధిలో కలుస్తున్నది. (గుజరాత్)

| | | |
|---|---|---|
| నీలాచలం | - | ఒరిస్సాలోని పూరి, అస్సాంలోని కామాఖ్య - ఈమెను నీలపార్వతి అని కూడా అంటారు. |
| పంపాసరస్సు | - | కర్ణాటకలోని హంపీ |
| పంచతీర్థం | - | హరద్వార్ వద్ద ఉన్నది. |
| పారాతటం | - | మాళ్వాలోని పార్వతి ప్రాంతం |
| పాటల - పాటలీపుత్రం | - | సింధునదీ తీరంలోని ఒక ప్రాచీన పట్టణం, బీహార్‌లోని పాట్నా |
| పయోష్ణ నది | - | జమునానదికి ఉపనది, పైసుని కేన్ - టోన్స్ మధ్యనున్నది. |
| ప్రభాస | - | గుజరాత్‌లోని వెరావల్‌వద్ద సోమనాథ్ |
| ప్రధ్యుమ్న | - | కర్ణాటక - హుగ్లీ జిల్లాలోని పాండువా |
| ప్రయాగ | - | ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ వద్ద ఉన్నది. మాధవేశ్వరపీఠం లలితాదేవి ఉన్నది. |
| పృథూదక | - | పంజాబ్ - కర్నాల్ జిల్లాలోని పెహోవా |
| పుండ్రవర్ధన | - | బెంగాల్ - బోగ్రా జిల్లాలోని మహాస్థాన్ |
| పూర్ణగిరి | - | మహారాష్ట్ర - బీజాపూర్, పైరా |
| పురుషోత్తమ | - | ఒరిస్తాలోని పూరి |
| పుష్కర | - | రాజస్థాన్ - అజ్మీర్‌వద్ద ఉన్నది. |
| పుష్పతీర్థ | - | మలయ పర్వతములు, కేరళ |
| మధువనం, మధుపురి | - | మధుర, ఉత్తరప్రదేశ్ |
| మద్రేశ్వర | - | పంజాబ్ - సియాల్‌కోటవద్ద మద్రా |
| మగధ | - | దక్షిణ బీహార్‌లోని పాట్నా - గయ ప్రాంతం |

| | | |
|---|---|---|
| మహాబోధి | - | బీహార్ - గయా జిల్లాలో భోధ్‌గయ |
| మహాగంగ | - | హిమాలయాల్లోని అలకనందానది |
| మహాలయ | - | మధ్యప్రదేశ్ - ఓంకార నాధ్, అమరేశ్వర్ |
| మహానది | - | ఒరిస్సాలోని మహానది |
| మహావనం | - | మధురకు 10 కి॥ మీ॥ దూరం |
| మాహిష్మతి | - | మధ్యప్రదేశ్ - నిమార్ జిల్లా మాంధాత |
| మాళవ | - | మధ్యప్రదేశ్ - మాళ్వా - దీనికి తూర్పు ప్రాంతం ఆకారం, లేదా దశార్ణం దీని రాజధాని విదిశ, పశ్చిమ ప్రాంతం అవంతి దీని రాజధాని ఉజ్జయిని. |
| మానససరోవర | - | శతద్రునది (సట్లెజ్‌నది) పుట్టిన ప్రాంతం హిమాలయాలలో ఉన్నది. |
| మందార | - | బీహార్ - భాగల్పూర్ జిల్లా మందార్ పర్వతము |
| మాండవ్య | - | రాజస్థాన్ - జోధ్‌పూర్‌వద్ద - మండోర్ |
| మంగళకోట | - | బెంగాల్ - బర్ద్వాన్ జిల్లా అజయ్ - కూనూర్ మధ్య ప్రాంతం |
| మణిపురం, మణివేద | - | బీహార్ - గయాజిల్లా- బక్రౌర్, ఫల్గునది వద్ద |
| మాయాపురి | - | హరద్వార్ ప్రాంతం |
| మేహార | - | తూర్పు బెంగాల్ - తిప్పేరా జిల్లా |
| మేఖల | - | కూచ్ బిహార్ - మేక్లిగంజ్ అమర్‌కంటక్ వద్ద కూడా ఒకటి కలదు |
| మేరుపర్వతం, సమేరు | - | హిందూకుష్ పర్వతము |
| మిథిల | - | నూపాల్ - తరాయ్ - జనక్‌పూర్ |
| ముండపృష్ట | - | బీహార్ - గయజిల్లా - బ్రహ్మయోని పర్వతం |

| | | |
|---|---|---|
| యాజపురం | - | ఒరిస్సా - కటక్‌జిల్లా - జాజ్‌పూర్ |
| యశోర | - | బెంగాల్ - జెస్సోర్ |
| రాధ | - | బెంగాల్ - బర్ద్వాన్ జిల్లాలో అజయ్‌లంక |
| రాజగిరి | - | బీహార్ - గయజిల్లా - రాజ్‌గిర్ |
| రామగిరి | - | నాగపూర్ వద్ద రామ్‌టేక్ |
| రామతీర్థ | - | మహారాష్ట్ర - ఠాణేజిల్లా - సొపారా |
| రత్నావళి | - | నేపాల్ - వేగవతి ఉపనది, బెంగాల్‌లోని ఒక ప్రాంతం |
| రుద్రకోటి | - | కురుక్షేత్రవద్ద ఒక తీర్థం నర్మదానది వద్ద ఒకటి ఉన్నది. |
| లలితా | - | ఉత్తరప్రదేశ్ - ఝాన్సీజిల్లా - లలితాపూర్ |
| లంక | - | సింహళద్వీపం |
| వాగ్మతి | - | నేపాల్‌లో ఒకనది; ప్రాచీన తీస్తనది |
| వైద్యనాథ్ | - | ఝార్ఖండ్ - సంతాల్ పరగణా - దేవఘర్ |
| వక్రేశ్వర | - | బెంగాల్ - బీర్‌భూమ్‌జిల్లా - దుబ్రాజ్‌పూర్ |
| వామన | - | కఠియావాడ్ - జునాగఢ్ వద్ద బంతాలి |
| వంగ | - | ఆగ్నేయ బెంగాల్ |
| వరాహపర్వత | - | నేపాల్ - బారాచ్ఛత్ర<br>కాశ్మీర్ - బారాముల్లా |
| వర్ధమాన | - | బెంగాల్ - బర్ద్వాన్ |
| వశిష్ఠ తీర్థ | - | అస్సాం - గౌహతి వద్ద సంధ్యాచల్<br>రాజస్థాన్ - సిరోహివద్ద - మౌంట్ అబూ |
| వస్త్రపద | - | కఠియావాడ్, గిర్‌నార్ |

వటపర్వతిక - బీహార్ - పాట్నాజిల్లా పాతర్‌ఘాటా
విదిశ - మధ్యప్రదేశ్ గ్వాలియర్‌వద్ద బేస్‌నగర్
విద్యాపుర - హంపీ ప్రాంతం
రాజమండ్రి కూడా ఈ పేరుతో పిలువబడేది
విమలేశ్వర - కఠియావాడ్ - పలితానా
వినాయక - మహారాష్ట్రలోని అష్టవినాయక క్షేత్రాలు
రంజన్‌గావ్ - మోర్గ్వా - దేహూర్ - వెనాద్రి - ఓజర్ - పాలి - మధ్ - సిద్ధటేక్
వింధ్య-ఉ.ప్ర. - మీర్జాపూరవద్ద బింధ్యాచల్
విపాశ - బియాస్‌నది, సింధునదికి ఉపనది
విరజా - ఒరిస్సా - కటక్‌జిల్లా - జాజ్‌పూర్
విరాట - రాజస్థాన్ - జైపూర్, ఆల్వార్ - భరత్‌పూర్ ప్రాంతం
విశాల - హిమాలయాలలోని బదరికాశ్రమం
విష్ణుపద - బీహార్ - గయజిల్లా - కొండపేరు
వ్యాఘ్రపుర - బీహార్ - షాహాబాద్ - బక్సర్
సహ్యాద్రి - మహారాష్ట్ర - పశ్చిమ కనుమలు
శాలగ్రామ గండకీనది
శంఖోద్ధార - గుజరాత్ - కచ్‌వద్ద నైరుతినున్న బాతిదీవి
సప్తార్చి - అక్షిణ మహారాష్ట్ర - సతారా
శారదా - కాశ్మీర్ -సర్ది
సరస్వతి - తూర్పు పంజాబ్‌లోని పెహోవానది
సరయూనది - ఔధ్ నుంచి ప్రవహిస్తున్న గాగ్రా

శర్కరారా - సింధ్‌లోని సుక్కూర్
శతద్రునది - పంజాబ్‌లోని సట్లెజ్‌నది
సేతుబంధం - రామేశ్వరంవద్ద - తమిళనాడు
సిద్ధపురం - ఉ.ప్ర. బారాబంకీ
అహ్మదాబాద్‌కి 110 కి మీ దూరం
సింహళ - శ్రీలంక ద్వీపం
సింధుసంగమం - ఇండస్‌నది వాయువ్య భారతం నుంచి అరేబియా సముద్రంలో కలియునది
సోమేశ్వర - గుజరాత్ - కఠియావాడ్, సోమనాథ్
శోణా - బీహార్ - పాట్నా - గంగాఉపనది
శోణా సంగమం - పాట్నావద్ద శోణా గంగా సంగమం
శ్రీగిరి - ఆంధ్రప్రదేశ్ - కర్నూల్ జిల్లా - శ్రీశైలం
శ్రీపుర - రాయ్‌పుర్‌జిల్లా - సిర్‌పూర్
స్థాణేశ్వర - పంజాబ్ - అంబాలాజిల్లా - థాణేశ్వర్
స్త్రీరాజ్యం - తూర్పు టిబెట్‌లో ను-వాంగ్స్ హిమాలయాల్లో కుమావ్-ఘర్‌వాల్ ప్రాంతం హుయాన్‌త్సాంగ్ పశ్చిమ స్త్రీరాజ్యంలో కొంత కాలం ఉన్నాడు
సుభద్రా - ఇరావతి
సుగంధా - దక్షిణ బెంగాల్ - బారిసల్‌వద్ద శికార్‌పూర్
సుపర్ణానది - జుమ్నా ఉపనది తుమసా (టోన్స్)

సింధు నాగరికతలో లింగమును పురుష దేవ చిహ్నముగా, యోనిని స్త్రీ దేవతా చిహ్నముగా పూజించే వారు. కాల క్రమేణ యోని పీఠం - లింగము ఒకే చోట కలిపి "శివలింగం" ఏర్పరచి, శివశక్తుల కలయికగా జగన్మాతృపితృ భావనతో ఆరాధించేవారు.

కీ॥ శ॥ 6-7 శతాబ్దాల నుంచి తాంత్రిక విధానములలో ప్రత్యేకముగా "యోని" ని పూజించుట, కౌళ, వామాచారములు, శ్రీవిద్య వ్యాప్తిపొందాయి.

యజుర్వేద శతరుద్రీయమందు, వాజసనేయ సంహిత -16నందు, రుద్రుని వైద్యునిగా శర్వ - భవ - శంభు - శివ వ్యాఘ్ర చర్మ ధారిగా స్తుతించారు. బహువచనములో రుద్ర గణములను నుతించారు.

అశ్వలాయన గృహ్యాసూత్రములలో 4,9 - శూల గవమనే యజ్ఞంలో గ్రామపొలిమేరలో రుద్రప్రీతికి, ఎద్దును బలి ఇవ్వడం జరిగేది.

పారస్కర గృహ్యాసూత్రముల 3-15 రీత్యా హర-మృడ, భీమ - శంకర స్వరూపుడైన రుద్రుడు, ప్రయాణములలో - విషజంతు బాధను - ప్రకృతి బాధలను - శత్రు బాధలను పొగొట్టుటకు ప్రాచీన వృక్షముల వద్ద ప్రార్థించేవారట.

క్రీ॥ పూ॥ 3వ శతాబ్దినుంచి అలౌకిక శక్తులు అనుగ్రహం పొందడానికి "భక్తి మార్గం" ఒక సాధనంగా రుద్రాది దేవతలు ధరించే, ఆ వేషభాషలను సాధకుల అనుకరించి వారి నామజపములు - స్తోత్రములు చేయుచూ వారియందు అమితమైన ప్రేమను పెంచుకొనేవారు.

కీ॥ పూ॥ 2వ శతాబ్దివాడైన పతంజలి తన మహాభాష్యములోను, పాణినిమహర్షి 5-2-76 అష్టాధ్యాయిలోను శివభాగవతుల, పాశుపతవ్రతుల ప్రస్తావన ఉన్నది.

ప్రాచీన ఆర్యులు శివారాధన లింగరూపముగా చేసేవారు. ఆది దేవుని భార్యగా ఆదిశక్తిని భావించారు.

బృహద్ధర్మపురాణం - 2-1-18లో

శ్లో॥ యోని: సాక్షాత్ భగవతీ లింగం సాక్షాన్మహేశ్వర:॥
తయోస్తు పూజనేన స్యాత్ సర్వదైవత పూజనమ్॥

శివలింగమును పూజించడంవల్ల సకల దేవతలను పూజించినట్లే అని భావించారు. ఇది మధ్యయుగానికి 17 వ శతాబ్ది చెందిన రచన

యజుర్వేదం తైత్తరీయం 1-8-6లో అంబిక రుద్రుని సోదరిగా చెప్పబడినది.

గృహ్యసూత్రములందు భవుని భార్య భవాని, రుద్రుని భార్య రుద్రాణి, శర్వుని భార్య శర్వాణి, మృడుని భార్య మృడాని అని ప్రక్కప్రక్కనే శక్తిని జతచేర్చారు.

కేనోపనిషత్‌లో హిమవంతుని కుమార్తె ఉమ శివుని తత్త్వం దేవతలకు తెలియజేసినట్లు కథ ఉన్నది. కాని ఈమె రుద్రశివుని భార్యకాదు.

తైత్తరీయారణ్యకంలో మధ్యలో చేర్చిన 10వ భాగం 18లో అంబిక రుద్రుని భార్యగా చెప్పబడింది.

వైదిక యుగంలో చెప్పబడిన రుద్ర - విష్ణు - ఇంద్రాదులు - పురాణయుగంనాటికి శివ - విష్ణు - దేవతలుగా, అనేక కథలతో- త్రిమూర్తులుగా, ప్రత్యేకించి శివ, విష్ణు, బ్రహ్మ, స్కంద పురాణములుగా, మరిన్ని ఉపపురాణములుగా కల్పించబడ్డాయి. 20వ శతాబ్దివరకు "భవిష్యపురాణ" రచన జరుగూనే ఉంది.

క్రీస్తు శకారంభంలో శివుని ఉగ్రమూర్తిగా పూజించినట్లు ఇండోసితియన్ నాణాలవల్ల తెలుస్తున్నది. మానవమూర్తిగా భావించినట్లు క్రీ॥ 1-2 శతాబ్దిల్లోని హువిష్క నాణెముల ద్వారా అవగతమగుచున్నది.

దేశమందంతటా శివుని లింగరూపములు బహుళవ్యాప్తిలో నున్నట్లు క్రీ॥ పూర్వం నుంచీ, ఉజ్జయినీలో లభించిన నాణెములు, చిత్తూరు జిల్లాలోని "గుడిమల్లాం" దేవాలయము శివుని లింగరూప ప్రాచీనతను తెలియజేస్తున్నాయి.

ఒరిస్సాలోని శుల్కీలు శివ-శక్తులను కలిపి పూజించేవారు వారి కులదైవం "స్తంభేశ్వరి".

బౌద్ధం వచ్చిన తరువాత క్రీ॥ శ॥ 3-4 శతాబ్దుల నుండీ "తంత్ర సాహిత్యం" ఉద్భవించి 6-9 శతాబ్దులలో మరింత పరిపుష్టిపొంది - 10-11 శతాబ్దులలో దశదిశలా విస్తరించింది. 13వ శతాబ్దినుంచి క్షీణించసాగింది.

## వేదాల్లో రుద్రుడే - పురాణాల్లో శివుడు

వేదములో రుద్రసూక్తములున్నవి. పురాణకాలంలో తర్వాత వచ్చిన శివస్వరూప, కధావిశేషములకు ఏమీ సంబంధములేదు. రుద్రుడనగా ఏడిపించువాడని అర్థం.

ఋగ్వేదములోని - ఇమారుద్రాయ తవసే కపర్దినే 7-46 అన్న సూక్తములో - రుద్రుడు స్థిరమైన విల్లుకలవాడు, బాణాలను వేగంగా వేయగలవాడు, అన్నము కలవాడు, అజేయుడు.

పిడుగుల నుంచి రక్షించు వేలాది ఔషధములుకల నీవు మా పుత్రులకు, పౌత్రులకు, హాని కలిగించవద్దు.

ఓరుద్రా ! మమ్ము చంపవద్దు. నీకోపానికి గురిచేయకు. సదా మాకు మేలుచేసి రక్షించు.

ఋగ్వేదం 1-144 లో - అంగిర సకుత్సుడు - రుద్రుని రూపం - గుణం ఇలా వర్ణించాడు.

శక్తివంతుడు, జటాధరుడు, వక్రుడు, దివ్యమైన క్రోధం గలవాడు, అందగాడు మొ॥.

ఋగ్వేదంలోని రుద్రునే తర్వాత పురాణ కాలంలో శివునిగా కల్పించారు.

మొహంజాదారో నాగరికతలో శివుని పోలిన విగ్రహాలు లభించాయి. యోగాసనంలో ఉపవిష్టుడై యుండగా, చుట్టూ జంతువుల పరివేష్టించి ఉంటాయి. మూడు ముఖములతో 2 శృంగములతో ఊర్ధ్వ లింగముతో ఈ ప్రతిమ ఉన్నది. 3 కళ్లు, త్రిశూలము ఉన్నాయి.

హరప్పాలో లభించిన ప్రాచీన టెర్రకోట ముద్రలలో స్త్రీ గర్భము నుంచి లతలు ఉద్భవించినట్లు ఉన్నాయి.

సప్త సింధులోని నదుల పేర్లు ఇలా అయ్యాయి.

1. పరుష్ణీనది (4-22-2) ఇంద్రునికి అమితమైన ప్రీతి. నేడు రావి అనగా ఇరావతి అయినది.
2. అసిక్ని - పేరు మారి చనాబ్ అనగా చంద్రభాగ అయింది
3. విపాట్ - అనగా విపాశనది విశ్వామిత్రుని స్తుతికి ప్రసన్నురాలై సుదాసు సైన్యానికి దారి ఇచ్చినది (3-33-18) నేడు వ్యాస మహర్షి పేరుకు ముడిపెట్టబడి 'బియాస' అయినది.
4. వితస్తానది జీలంనది అయినది.
5. సింధునది - నాడూ - నేడు అలాగే ఉన్నది.
6. శతుద్రునది - సట్లెజ్ అయినది.
7. సరస్వతి - ఘగ్గరకు పాయగా కురుక్షేత్రం గుండా ప్రవహిస్తోంది.

ఈ నదులను భరద్వాజుడు "సప్తస్వసా సరస్వతి" 6-6-10 ఏడు తోబుట్టువుల సరస్వతి అన్నాడు.

ఆకాలంలో గంగానదికి ఏ గౌరవంలేదు.

# ఈ రచనకు పరిశీలించిన గ్రంథములు

- ఋగ్వేదం - సంహిత
- శక్తిపీఠాస్ - డి.సి. సర్కార్
- ఋగ్వేద ఆర్యులు - రాహుల్ సాంస్కృత్యాయన్
- శివపురాణం
- స్కందపురాణం
- లింగపురాణం
- బ్రహ్మవైవర్తపురాణం
- నారదీయపురాణం
- భారతం
- భాగవతం
- మత్స్యపురాణం
- కూర్మపురాణం

## త్వరలో

1. "బృహజ్జాతకం" - దశాధ్యాయీ వ్యాఖ్యానం
2. ఋగ్వేదకథలు
3. శివతత్త్వం
4. రుద్రుడు - శివుడు
   - చారిత్రక పరిణామం
5. సుభాషిత వజ్రవైఢూర్యాలు
6. 6 సుబ్రహ్మణ్య క్షేత్రాలు - చారిత్రకనేపథ్యం
7. హేవజ్రతంత్రం
8. విజ్ఞానభైరవం
9. "శ్రీచక్రార్చన" - చారిత్రక పరిణామం
10. జ్యోతిష విద్యానిధి
11. ఆకాశ భైరవ తంత్రం
12. చరిత్ర రచనలో - తప్పుడు రాతలు
13. "జెన్" బౌద్ధం - జ్ఞానబోధ
14. "బాచ్" ఫ్లవర్ రెమిడీస్
15. **Absolute Monotheism - An easy way**
16. **Pearls 'n' Pebbals**
17. "మూడోకన్ను" - (ఒక లామా ఆత్మకథ)

SRIPATHI PRESS, KKD. PH 2365140